FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక


విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :147 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ ఆదివారం- 18 - జనవరి - 2026

# విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గింపుపై సర్కార్ చర్యలు



ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడే నాటికి యూనిట్

విద్యుత్ కొనుగోలు వ్యయం రూ.5.19

2025-26లో యూనిట్‌కు రూ.29 పైసలు తగ్గించిన ప్రభుత్వం

ఇంకా 90 పైసలు తగ్గించేందుకు గల అవకాశాలపై కసరత్తు

విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ఏడాది ఇప్పటికే యూనిట్ విద్యుత్‌పై 29 పైసలు తగ్గించిన సర్కార్, దాని ద్వారా 2 వేల 320 కోట్లను ఆదా చేసింది. దీన్ని రూపాయి 19 పైసలకు తగ్గించాలని భావిస్తోంది. మూడేళ్లలో ఈ లక్ష్యం చేరేలా ప్రణాళికల రచిస్తోంది. ఇందుకోసం పూర్తిస్థాయిలో వనరుల వినియోగంపై కసరత్తు ప్రారంభించింది. రూ.4 కు తీసుకురావాలన్న లక్ష్యం మిగతా..2లో

# సేవ్ సికింద్రాబాద్ర ర్యాలీకి అనుమతి నిరాకరణ.. ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం



నగరం అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే నిరసన తెలిపే హక్కు లేదా అని నిలదీత

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోందని విమర్శ

అరెస్టులు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం

హైదరాబాద్: హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఉపేక్షించేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'సేవ్ సికింద్రాబాద్ణ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు శాంతి ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారని మండిపడ్డారు. నగర అస్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే ప్రజలకు నిరసన తెలిపే హక్కు లేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుగ్లక్ పనులు చేస్తోందని విమర్శించారు. మిగతా..2లో

# నా భుజంపై చేయి వేసి రాహుల్ గాంధీ గెలిపించమంటే ప్రజలు నన్ను ఓడించారు



- జీవితంలో తాను సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా పోటీ చేయనన్న జగ్గారెడ్డి
- రాహుల్ గాంధీని ఇక్కడకు పిలిచి అవమానించినట్లుగా భావిస్తున్నానని వ్యాఖ్య
- తన జీవితంలో ఇది మరిచిపోలేని విషయమన్న జగ్గారెడ్డి

హైదరాబాద్: గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తన భుజంపై చేయి వేసి మిగతా..2లో

# 25 ఏళ్లు కష్టపడి చదివితే 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చు

- తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని వెల్లడి
- తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందన్న ముఖ్యమంత్రి
- విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: 25 ఏళ్లు కష్టపడి చదివితే 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లి ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలి ప్రధానమంత్రి నెహ్రూ మిగతా..2లో

# నల్గొండ ఇక కార్పొరేషన్... సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన మంత్రి కోమటిరెడ్డి

- నల్గొండకు మున్సిపల్ కార్పొరేషన్ హోదా
- కార్పొరేషన్ హోదాతో నేరుగా కేంద్ర నిధులు పొందే అవకాశం
- సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామన్న మంత్రి కోమటిరెడ్డి
- హైదరాబాద్ తరహాలో నల్గొండను తీర్చిదిద్దుతామని వెల్లడి
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని పిలుపు




హైదరాబాద్: నల్గొండ పట్టణానికి మున్సిపల్ కార్పొరేషన్ హోదా లభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండను కార్పొరేషన్‌గా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నల్గొండను ఒక 'సూపర్ స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ హోదా రావడంతో ఇకపై అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు పొందే అవకాశం కలిగిందని మంత్రి కోమటిరెడ్డి వివరించారు. కేవలం 25 నెలల్లోనే ఈ హోదాను సాధించామని, దీనివల్ల గతంతో పోలిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని మిగతా..2లో

# మహారాష్ట్రలో మా విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం



- మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో 125 మంది ఎంఐఎం కార్పొరేటర్ల విజయం
- ఎంఐఎం విజయంపై ఒవైసీ హర్షం
- ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు

ఢిల్లీ : మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సంచలన విజయాలను నమోదు చేసింది. మిగతా..2లో

# ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంలో ఎన్డీఏ సర్కార్ ఫెయిల్

- ఇందోర్‌లో కలుషిత నీటి బాధితులను పరామర్శించిన రాహుల్ గాంధీ
- భాగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత నీరు తాగి ఏడుగురు మృతి



ఢిల్లీ : మధ్యప్రదేశ్ ఇందోర్‌లో జరిగిన కలుషిత నీటి మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత జలాలు తాగి ఆస్పత్రి పాలైన బాధితులను రాహుల్ పరామర్శించారు. ఇటీవల భాగీరథ్‌పుర ప్రాంతంలో మురుగు కలిసిన నీళ్లు తాగడంతో డయేరియా, వాంతుల బారిన పడి నగరంలో ఏడుగురు మృతి చెందారు. పలువురు ఆస్పత్రి పాలైయ్యారు. ఈ నేపథ్యంలో బాధితులు చికిత్స పొందుతున్న బాంబే ఆస్పత్రికి వెళ్లిన మిగతా..2లో

# బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రావాల్సిన సమయం వచ్చింది

- బంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన ప్రధాని మోదీ
- హావ్ డా- టీఎంసీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ప్రధాని



ఢిల్లీ : బంగాల్ ప్రజలు నిజమైన మార్పును కోరుకుం టున్నారని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన సమయం వచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. టీఎంసీ అవినీతి, హింసతో నిండిన పార్టీ అని మండిపడ్డారు. బిహార్‌లో ఎన్ డీఏ విజయం సాధించిందని, ఇప్పుడు బంగాల్ సమయం వచ్చిందని స్పష్టం చేశారు. శనివారం బంగాల్‌లోని మాల్దాలో పర్యటించిన ప్రధాని మోదీ హావ్ డా- అస్సాంలోని మిగతా..2లో

# బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం




- కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు.
- అనంతరం ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడారు.
- బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలమని పవన్ అన్నారు.

# పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌తోనే కరువు శాశ్వత పరిష్కారం....

- టీఆర్ఎస్ పాలమూరు పేరుతో ప్రజలను మోసం చేసింది..
- పాలమూరు యూనివర్సిటీ, లా కాలేజ్ భవనాలకు కేంద్రం రూ.120 కోట్లు..
- రేవంత్ రెడ్డి పైన పాలమూరు జిల్లా అభివృద్ధి పైన పెద్ద బాధ్యత ఉంది..
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ...



జడ్చర్ల/జనవరి 17(ఆకాంక్ష) : పాలమూరు జిల్లా బిడ్డగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిపై పాలమూరు జిల్లా అభివృద్ధికి సంబంధించిన భారీ బాధ్యత ఉందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. గతంలో సీఎంలుగా ఉన్నవారు తమ తమ జిల్లాలకే ప్రాధాన్యం ఇచ్చారని, కరువు కాటకాలతో అల్లాడుతున్న పాలమూరు జిల్లా అభివృద్ధిని ఎవరూ పట్టించు కోలేదని విమర్శించారు.

# పల్నాడులో జరిగింది వ్యక్తిగత ఘటన... దానికి కుల, రాజకీయ రంగు పులిమారు



పల్నాడు ఘటనను వైసీపీ రాజకీయం చేస్తోందని ఆరోపణ

హత్య, కక్ష సాధింపు రాజకీయాలకు కూటమి ప్రభుత్వం వ్యతిరేకం

గత వైసీపీ పాలనలో పల్నాడులో జరిగిన హింసను గుర్తుచేసిన మంత్రి

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ

కొత్త మద్యం విధానంతో ధరలు తగ్గాయన్న కొల్లు రవీంద్ర

అమరావతి : హత్య రాజకీయాలు, కక్ష సాధింపులకు తమ కూటమి ప్రభుత్వం పూర్తిగా విరుద్ధమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. పల్నాడు జిల్లాలో ఇటీవల జరిగిన ఒక వ్యక్తిగత ఘటనను అడ్డం పెట్టుకుని, దానికి కుల, రాజకీయ రంగు పులిమి రాష్ట్రంలో ఉద్రిక్తతలు సృష్టించాలని వైసీపీ కుట్ర పన్నుతోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. శనివారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌తోనే కరువు శాశ్వత పరిష్కారం....

విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనలో పాలమూరు జిల్లా తీవ్రంగా వెనుకబడి పోయిందని పేర్కొన్నారు.పాలమూరు జిల్లా అభివృద్ధి లక్ష్యంతోనే వివిధ ప్రాజెక్టులు తెచ్చినట్లు తెలిపారు. ఉద్యమ సమయంలో పాలమూరు ఎంపీగా గెలిచిన కేసీఆర్ సీఎం అయిన తర్వాత పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను పూర్తి చేయలేదని,పాలమూరు జిల్లాను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఫలితంగా జిల్లా ఎండబెట్టబడిందని అన్నారు. వెనుకబడిన పాలమూరు జిల్లాకు శాశ్వత పరిష్కారం నీళ్లేనని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందని మంత్రిగా ఉన్న సమయంలో జీవో తీసుకువచ్చి పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ ప్రాజెక్ట్‌ను తామే తీసుకువచ్చి తామే పూర్తి చేశామని టీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జూరాల నుంచి నీళ్లు తీసుకునేలా అప్రోచ్ టేకప్ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను పెద్దఎత్తున కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు సమన్వయంగా వినియోగిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.రాష్ట్ర అవసరాలు, అప్పులు, అభివృద్ధి అంశాలను ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి కేంద్ర రాష్ట్ర భాగస్వామ్య ప్రాజెక్టులు తెచ్చేలా సీఎం దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణలో ఏ పార్టీ అధికారంలో ఉందనే ఆలోచన కాకుండా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని మోదీ పనిచేస్తున్నారని తెలిపారు.కేంద్రం సహకారంతో మున్సిపాలిటీలకు నిధులు, రోడ్లు, జాతీయ రహదారులు,మహబూబ్‌నగర్ జడ్చర్ల బైపాస్‌లకు శాంక్షన్ తీసుకొచ్చినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయం ఉంటుందని, ఎన్నికలు ముగిశాక అందరూ కలసి పాలమూరు అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. పాలమూరు అభివృద్ధికి రూ.823 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. దేవరకద్ర ఎల్‌హెచ్‌ఎస్, మహబూబ్‌నగర్ ఆర్‌ఓబీకి శాంక్షన్ వచ్చిందని, తాగునీటి సరఫరాకు రూ.220 కోట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి రూ.603 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. టీడీ గుట్ట ఆర్‌ఓబీ, దేవరకద్ర ఎల్‌హెచ్‌ఎస్‌కు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. వీరన్నపేట, బోయపల్లి, తిమ్మసానిపల్లి ఆర్‌ఓబీలు, మెతీనగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లకు మంజూర్లు లభించాయని, మే నెలలో టెండర్లు జరుగుతాయని తెలిపారు. ఆర్‌ఓబీలకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వడంతో జాప్యం జరిగేదని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఇకపై కేంద్ర ప్రభుత్వమే వంద శాతం నిధులు ఖర్చు చేస్తుందని చెప్పారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆలోచన మంచిదని, గతంలో మంజూరైన గురుకులాలకు పక్కా భవనాలు లేక పోవడంతో వాటికి భవనాల నిర్మాణంపై సీఎం ఆలోచన చేయాలని కోరారు. మహబూబ్‌నగర్‌లో పాలమూరు యూనివర్సిటీ, లా కాలేజ్ భవనాలకు కేంద్రం ద్వారా రూ.120 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో అభివృద్ధిపై పెద్దఎత్తున శ్రద్ధ పెట్టి పథకాల అమల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. పాలమూరు జిల్లాలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, రోడ్ల అభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయిస్తే జిల్లాకు పూర్తిస్థాయి మార్పు వస్తుందని అన్నారు. సీఎం జిల్లా నుంచే ఉండటంతో ప్రజల్లో పెద్దఎత్తున ఆశలు ఉన్నాయని చెప్పారు. ఈ అభివృద్ధి జరిగితే వలసలు ఆగిపోతాయని, జిల్లాలోని మేధావులు, విద్యావంతులు తిరిగి స్వస్థలాలకు వచ్చి యువత తమ లక్ష్యాలను సాధిస్తారని పేర్కొన్నారు.ఈ చారిత్రక అవకాశాన్ని సీఎం రేవంత్ రెడ్డి వంద శాతం ఉపయోగించుకుని పాలమూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని డీకే అరుణ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## పల్నాడులో జరిగింది వ్యక్తిగత ఘటన... దానికి కుల, రాజకీయ రంగు పులిమారు

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పల్నాడులో చోటుచేసుకున్నది పూర్తిగా వ్యక్తిగత గొడవేనని, దానిని ఆసరాగా చేసుకుని కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ ప్రయత్నించడం దురదృష్టకరమని మంత్రి విమర్శించారు. "గత వైసీపీ పాలనలో పల్నాడు ప్రాంతంలో గ్రామాలపై దాడులు, ప్రజలను ఊళ్ల నుంచి తరిమివేయడం, బీసీలు, బలహీన వర్గాలపై జరిగిన అఘాయిత్యాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. మాచర్లలో పిన్నెల్లి సోదరుల అరాచకాలు, వారి దౌర్జన్యాలు ఆనాటి హింసకు నిదర్శనం. ఆ దారుణాలన్నీ మర్చిపోయారని వైసీపీ నేతలు అనుకుంటే అది వారి భ్రమే" అని రవీంద్ర వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో డ్రైవర్ హత్య, డాక్టర్ సుధాకర్ ఘటనల్లో బాధితులకు న్యాయం జరగలేదని, నడిరోడ్డుపై జరిగిన ఆ దుర్మార్గాలను ప్రజలు గమనించారని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని కొల్లు రవీంద్ర తేల్చిచెప్పారు. "చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు. కుట్రలు చేసేవారే చివరికి ఇరుక్కుంటారు. మద్యం స్కామ్‌తో ఇది మరోసారి స్పష్టమైంది" అని అన్నారు. మద్యం విధానంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, గత ప్రభుత్వంలో ఏఆర్టీ పేరుతో ప్రజలపై అదనపు భారం మోపారని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంతో నాణ్యమైన మద్యం, పక్క రాష్ట్రాలతో సమానంగా, కొన్నిచోట్ల ఇంకా తక్కువ ధరలకే అందుబాటులో ఉందని వివరించారు. మైక్రో బ్రూవరీల అనుమతులు కూడా పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, పారదర్శకంగానే ఇస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాలపై దాడులు, తిరుపతి ఘటనలు, సోషల్ మీడియాలో తప్పుడు వీడియోల ప్రచారం వెనుక వైసీపీ ఉద్దేశపూర్వక కుట్రలు ఉన్నాయని కొల్లు రవీంద్ర ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాల ద్వారా నిఘా పెంచుతున్నామని, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజల విశ్వాసంతో ఏర్పడిన తమ ప్రభుత్వం శాంతి, సౌభ్రాతృత్వాలకే కట్టుబడి ఉందని, హింసా రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌లో స్థానం లేదని ఆయన పునరుద్ఘాటించారు.

## బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం

అమరావతి :కాకినాడ, జనవరి18: బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్(ఝఖ్షఝఅ ఖుశ్రీఝఅ) అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. 'అనేక కష్టనష్టాలను తట్టుకుని ఏఎం గ్రీన్ కంపెనీ పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా ముఖ్యమైనవి. ఈ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాము' అని పవన్ అన్నారు. 'కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో అనేక ప్రాజెక్టులు వస్తున్నాయి. ఏఎం గ్రీన్ కంపెనీ రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలను వేధించారు. పార్టీలు మారవచ్చు. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం' అని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్ ను ఏఎం గ్రీన్ సంస్థ కాకినాడలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్ట్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. రూ.13వేల కోట్లతో 495 ఎకరాల్లో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. ఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అలాగే..

## నా భుజంపై చేయి వేసి రాహుల్ గాంధీ గెలిపించమంటే ప్రజలు నన్ను ఓడించారు

తనను గెలిపించాలని ఇక్కడి ప్రజలను కోరితే, వారు ఓడించారని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఇక తాను జీవితంలో సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇళ్ళ స్థలం లేని పేదలతో సంగారెడ్డిలోని గంజి మైదానంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీని ఇక్కడకు పిలిచి తాను అవమానించినట్లుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తన కోసం రాహుల్ గాంధీ సంగారెడ్డికి వచ్చి గెలిపించాలని ప్రచారం చేశారని, కానీ ఫలితం మాత్రం తనకు అనుకూలంగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవితంలో ఇది మరిచిపోలేని విషయమని ఆయన అన్నారు. తన ఓటమికి ఇక్కడి పేద ప్రజలు కాదని, మేధావులు, పెద్దలని విమర్శించారు. సంగారెడ్డిలో ఈసారి తన భార్య నిర్మల పోటీ చేసినా తాను ప్రచారానికి కూడా రానని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తానని, సంగారెడ్డిలో మాత్రం చేయబోనని అన్నారు.

## 25 ఏళ్లు కష్టపడి చదివితే 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చు

సాగునీటి ప్రాజెక్టులు, విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యతనిస్తుందని స్పష్టం చేశారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే నేటికీ జీవనాధారంగా నిలుస్తున్నాయని అన్నారు. భూగరిష్ఠ పరిమితి చట్టం తీసుకురావడం ద్వారా కాంగ్రెస్ దొరల వద్ద ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిందని గుర్తు చేశారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని గుర్తించాలని సూచించారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని అన్నారు.

## నల్గొండ ఇక కార్పొరేషన్... సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన మంత్రి కోమటిరెడ్డి

ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికలను కూడా ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్‌తో పాటు రూ.700 కోట్లతో ఓఆర్ఆర్, ధర్వేశిపురం వరకు 6 లైన్ల రహదారి నిర్మిస్తామని తెలిపారు. అలాగే, ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్ కోసం రూ.450 కోట్లు కేటాయించనున్నట్టు వెల్లడించారు. బ్రహ్మంగారి గుట్ట – లతీఫ్ సాబ్ దర్గా గుట్టలను కూడా అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా నల్గొండను హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్పొరేషన్ అభివృద్ధికి శాంతి, సామరస్యాలతో అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంలో ఎన్డీఏ సర్కార్ ఫెయిల్

మొదటి పేజి తరువాయి

స్వచ్ఛమైన తాగునీరు కూడా లేని స్మార్ట్? సిటీ: రాహుల్

బాధితులతో మట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. బాధితులకు ధైర్యం చెప్పిన రాహుల్ గాంధీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి భాగీరథ్‌పుర్ ప్రాంతానికి వెళ్లిన రాహుల్ బాధిత కుటుంబాలతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన రాహుల్, ఇండోర్ స్వచ్ఛమైన తాగునీరు కూడా లేని ఒక కొత్త నమూనా స్మార్ట్ సిటీ అని ఎద్దేవా చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం, కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని రాహుల్ ఆరోపించారు.

### రాజకీయం కాదు, మద్దతు ఇవ్వడానికే వచ్చా!

"చాలా నగరాల్లో ఇదే జరుగుతోంది. స్వచ్ఛమైన నీటిని అందించడం, కాలుష్యాన్ని నియంత్రించడమనేది ప్రభుత్వ బాధ్యత. వీటిని ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ఇక్కడ ప్రభుత్వానికి బాధ్యత ఉంటే దానిని వారు నిర్వర్తించాలి. వీళ్లు(బాధితులు) అదే కోరుకుంటున్నారు. వారికి మద్దతు ఇవ్వడానికే వచ్చాను. ఇందులో ఎలాంటి రాజకీయం లేదు. విపక్ష నేతగా ఇక్కడికి వచ్చాను. ఇక్కడ ప్రజలు చనిపోతున్నారు. ఇక్కడ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎలాంటి అభ్యంతరం లేదన్న రాహుల్

"ప్రజల సమస్యలను లేవనెత్తి, వారికి మద్దతు ఇవ్వడానికి వచ్చాను. ఇందులో ఎటువంటి తప్పులేదు. ఇది నా బాధ్యత. వారికి సహాయం చేయడానికి, వారికి అండగా నిలబడటానికి నేను ఇక్కడ ఉన్నాను. మీరు దీన్ని ఎలా పిలిచినా నాకు పర్వాలేదు. కావాలంటే దీన్ని రాజకీయమని పిలవండి. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. నేను వీరికి మద్దతు ఇవ్వడానికి వచ్చాను. వీరికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలి" అని రాహుల్ డిమాండ్ చేశారు.

### నిందలు వేయడంలో బీజేపీ సర్కార్ బిజీ

మరోవైపు, బీజేపీ ప్రభుత్వం నిందలు వేయడంలోనే బిజీగా ఉందని కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ అధ్యక్షుడు జితు పట్వారీ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌ను 20 ఏళ్లకు పైగా పాలిస్తున్న బీజేపీ, తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధను అర్థం చేసుకోలేదంటూ మండిపడ్డారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం అర్థం చేసుకుంటారని అన్నారు. "ఇండోర్?లో విషపూరిత నీటి కారణంగా అనేక మరణించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, నిందలు, ప్రతినిందల రాజకీయాల్లో నిమగ్నమై ఉంది. రాష్ట్రంలో 20 సంవత్సరాలకు పైగా బీజేపీ పాలన ఉంది. ఇండోర్? నగరంలో బీజేపీ నేతృత్వంలోని మున్సిపల్ కార్పొరేషన్ సుమారు 25 సంవత్సరాలుగా ఉంది. ఆ నియోజకవర్గాన్ని 30 సంవత్సరాలకుపైగా బీజేపీ ఎంపీ పాలించారు . కానీ స్వచ్ఛమైన (శుభ్రమైన) తాగునీరు అందించడంలో విఫలమయ్యారు" అంటూ విమర్శలు గుప్పించారు. "ఇండోర్?కు రాహుల్ గాంధీ రావడం వెనుక ఉద్దేశ్యం ఇక్కడ జరిగిన సంఘటనలో బాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలియజేయడం, వారితో కలిసి ఘటన వెనుక ఉన్న కారణాలు ఏమిటో అట్టడుగు స్థాయిలో అర్థం చేసుకోవడం. నిస్సందేహంగా ఏడుగురు మరణించడం ఇండోర్?పై ఒక మచ్చ. రాజ్యాంగం మనకు పరిశుభ్రమైన నీటిని పొందే హక్కును ఇస్తుంది. ఇది మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత. కానీ శుభ్రమైన నీరు ఎందుకు అందించడం లేదు?" అంటూ ప్రశ్నించారు.

# బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రావాల్సిన సమయం వచ్చింది

మొదటి పేజి తరువాయి

గువాహటి (కామాఖ్య) మధ్య తిరిగే వందే భారత్ తొలి స్లీపర్ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ ఆయన మాట్లాడారు. శనివారం నుంచి వందేభారత్ స్లీపర్ క్లాస్ రైళ్లు బంగాల్‌లోని హౌరా నుంచి అసోంలోని గువహతి మధ్య రాకపోకలు సాగిస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. కాళీ మాతకు నెలవైన పుణ్యభూమిని కామాఖ్య మాత పూజలు అందుకునే పుడమితో ఈ రైలు అనుసంధానిస్తుందని చెప్పారు. ఈ మార్గంలో 'వందేభారత్'లో ప్రయాణంతో మర్చిపోలేని, సౌకర్యవంతమైన, అద్భుత అనుభవాన్ని ప్రయాణికులు పొందుతారని తెలిపారు. "ప్రస్తుతం భారతీయ రైల్వే ఆధునికీకరణ దశలో ఉంది. దేశ రవాణా సౌకర్యాలను ఆధునీకరించడంతో పాటు స్వయం సమృద్ధిపై మేం ఫోకస్ పెట్టాం. వందేభారత్‌లు మేడిన్ ఇండియా రైళ్లు. ఇప్పుడు ఐరోపా, అమెరికా కంటే ఎక్కువ రైల్వే బోగీలను భారత్ తయారు చేస్తోంది. ఈ మార్పు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలుస్తోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### నాడు విదేశీ రైళ్ల వీడియోలు చూసేవాళ్లం!

ఒకప్పుడు విదేశీ రైళ్ల ఫొటోలు, వీడియోలను చూసి, ఇలాంటివి మనదేశంలో ఎప్పటికొస్తాయో అని భారతీయులు అనుకునేవారని ప్రధాని మోదీ తెలిపారు. ఇప్పుడు అవే తరహా రైళ్లలో భారతీయులు నిత్యం ప్రయాణిస్తున్నారని ఆయన చెప్పారు. విదేశీయులు భారతీయ అధునాతన రైళ్ల వీడియోలు తీసి, ఇక్కడ విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రపంచానికి చెబుతున్నారని మోదీ పేర్కొన్నారు.

కేంద్ర పథకాల నుంచి బంగాలీలను దూరం చేస్తున్నారు!

"మమతా బెనర్జీ సర్కారు బంగాల్ ప్రజలను కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్ నుంచి లబ్ధి పొందకుండా అడ్డుకుంటోంది. ఆ పథకంతో దేశంలోని అల్ప ఆదాయ వర్గాల ప్రజలంతా ఉచితంగా ఆరోగ్య బీమా కవరేజీని పొందొచ్చు. మనసులేని, కర్కశమైన మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ సహాయం బంగాల్ ప్రజలకు చేరకుండా అడ్డుపడుతోంది. మేం వరద సహాయక నిధులను 40 సార్లు బంగాల్‌కు పంపించాం. కానీ వాటిని బాధిత కుటుంబాలకు మమత సర్కారు పంపిణీ చేయలేదు. పేదలకు చెందాల్సిన ధనాన్ని అవినీతిమయ టీఎంసీ ప్రభుత్వం లూటీ చేస్తోంది. నాకు, బంగాల్ ప్రజలకు శత్రువుగా టీఎంసీ ప్రభుత్వం మారింది. బంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు ఉండాలి. ఉచిత రేషన్ అందాలి. సంక్షేమ పథకాల ప్రయోజనాలన్నీ లభించాలి. ఇందుకోసం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క అవకాశాన్ని ఇచ్చి చూడాలి. తప్పకుండా బంగాలీలు మార్పును కోరుకుంటారని నేను నమ్ముతున్నాను" అని ప్రధాని మోదీ తెలిపారు.

### బంగాల్‌లోనూ మార్పు!

"విభజన రాజకీయాలు చేసే వాళ్లే దశాబ్దాల పాటు తూర్పు భారత రాష్ట్రాలను పరిపాలించారు. వాటికి విద్వేష, విభజన రాజకీయాల సంకెళ్ల నుంచి బీజేపీయే విముక్తి కల్పించింది. బీజేపీ ప్రభుత్వాల సుపరిపాలనను పొందుతున్న రాష్ట్రాలు ఇప్పుడు బంగాల్ చుట్టూ ఉన్నాయి. తొలిసారిగా ఒడిశాలోనూ బీజేపీ సర్కారు ఏర్పడింది. చాలా ఏళ్లుగా బీజేపీని త్రిపుర విశ్వసిస్తోంది. అసోంలో ఇటీవలే జరిగిన పలు ఎన్నికల్లో బీజేపీ రాణించింది. అక్కడి ప్రజలు మాపై నమ్మకాన్ని ఉంచారు. బిహార్ సైతం ఎన్‌డీఏ పాలననే కోరుకున్నారు. మా కూటమినే ఆశీర్వదించారు. తదుపరిగా బంగాల్‌లోనూ బీజేపీ సుపరిపాలన అందాల్సి ఉంది. ఈ సభకు వచ్చిన ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే బంగాల్‌లోనూ ప్రభుత్వం మారుతుందని అనిపిస్తోంది. అత్యంత బాధ్యతారహిత, నిరంకుశ టీఎంసీ సర్కారును తొలగిస్తేనే బంగాల్ డెవలప్ సాధ్యమవుతుంది" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

ఎవ్వరూ అంచనా వేయని ప్రాంతాల్లోనూ గెలుస్తున్నాం!

"మహారాష్ట్ర, తిరువనంతపురం (కేరళ) మున్సిపల్ ఎన్నికల్లోనూ బీజేపీ గెలిచింది. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల విజయం చారిత్రకమైంది. ప్రత్యేకించి ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌లో మేం గొప్ప గెలుపును పొందాం. ఎవ్వరూ అంచనా వేయని ప్రాంతాల్లోనూ ఇప్పుడు బీజేపీ విజయాలను సాధిస్తోంది. దేశ ప్రజలకు బీజేపీపై బలపడుతున్న నమ్మకం వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయి. ప్రత్యేకించి దేశంలోని జెన్ జీకి బీజేపీ వికాస నమూనాపై పూర్తి విశ్వాసం ఉంది. బీజేపీ గురించి దశాబ్దాలుగా అబద్ధాలు, వదంతుల ప్రచారం జరిగిన ఏరియాల్లోనూ ఇప్పుడు ప్రజలు మాకు ఓట్లు వేస్తున్నారు. అందుకే వరుస విజయాలు బీజేపీని వరిస్తున్నాయి. బంగాల్ ప్రజలు కూడా బీజేపీని ఆశీర్వదిస్తారని నేను నమ్ముతున్నాను" అని ప్రధాని మోదీ తెలిపారు.

### వరద బాధితుల కన్నీళ్లను మమత పట్టించుకోలేదు

"బంగాల్‌లోని మాల్దా ప్రాంతంలో ఫ్యాక్టరీలు లేవు. దీనివల్ల రాష్ట్రంలోని మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాలను వెతుక్కుంటూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. మమతా బెనర్జీ సర్కారు విధానాల వల్ల రాష్ట్రంలోని మామిడి రైతులు బాగా నష్టపోయారు. బాగా బాధపడ్డారు. ప్రత్యేకించి వరదల సమయంలో మమత ప్రభుత్వం చాలా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. గంగా, ఫులాహార్ నదుల వరదల వల్ల వందలాది మంది నిలువ నీడను కోల్పోయారు. ఆ సమయంలో వరద బాధితులు పెట్టుకున్న కన్నీళ్లను మమత పట్టించుకోలేదు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సాయం చేయడానికి మేం పంపిన నిధులను టీఎంసీ సర్కారు లూటీ చేసింది. మేం గెలిస్తే వరద నివారణకు పకడ్బందీ చర్యలు చేపడతాం. మాల్దాలో మామిడి రైతులకు మంచిరోజులు తెస్తాం. మామిడి రైతుల కోసం మరిన్ని కోల్డ్ స్టోరేజీలను అందుబాటులోకి తెస్తాం" అని ప్రధాని మోదీ హామీలు ఇచ్చారు.

# విద్యుత్ కొనుగోలు వ్యయం తగ్గింపుపై సర్కార్ చర్యలు

మొదటి పేజి తరువాయి

విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని రానున్న మూడేళ్లలో యూనిట్‌కు 1.19 మేర తగ్గించేందుకు ఇంధన శాఖ కసరత్తు చేస్తోంది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడే నాటికి యూనిట్ విద్యుత్ కొనుగోలు వ్యయం 5.19గా ఉంది. మరో మూడేళ్లలో దీన్ని 4 రూపాయలకు తీసుకురావాలన్న లక్ష్యం మేరకు 2025-26లో యూనిట్‌కు 29 పైసలు తగ్గించింది. ఇంకా 90 పైసలు తగ్గించేందుకు గల అవకాశాలపై కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో అవసరాలకు ఏటా సుమారు 80 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను డిస్కంలు వివిధ వనరుల నుంచి కొంటున్నాయి. ఇప్పటికే యూనిట్‌కు 29 పైసలు తగ్గించినందున కొనుగోళ్లలో ఏటా సుమారు 2 వేల 320 కోట్లు ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. వ్యయ నియంత్రణపై దృష్టి : వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2023-24లో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విద్యుత్ కొనడం ద్వారా 8 వేల 600 కోట్లు వెచ్చించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వ్యయ నియంత్రణపై దృష్టి పెట్టింది. సాంకేతికతతో ముందస్తుగా డిమాండ్‌ను అంచనా వేసి అవసరం మేరకే కొంటోంది. తద్వారా 2024-25లో బహిరంగ మార్కెట్‌లో కొనుగోళ్లు 3 వేల కోట్లకు తగ్గాయి. ఈ ఏడాది 1,700 కోట్లకు తగ్గాయి. 2026-27లో మరో వెయ్యి కోట్లు తగ్గించేలా ఇంధన శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనికోసం అంతర్గత సామర్థ్యాన్ని పెంచుకుంటూ, అనవసర ఖర్చులు తగ్గించుకుంటోంది. ప్రస్తుతం విద్యుత్ సంస్థల నష్టాలు 10.2 శాతంగా ఉన్నాయి. ఒక్క శాతం నష్టాలు తగ్గినా, కొనుగోళ్లలో 1,000 కోట్లు ఆదా అవుతుందని అంచనా. పంపిణీ నష్టాలను అధిగమించడం ద్వారా 2026-27లో యూనిట్‌కు కనీసం 30 పైసలు తగ్గించాలన్నది ఇంధన శాఖ లక్ష్యం. ఇదే తరహాలో ఏటా యూనిట్‌పై 20 పైసలు తగ్గించేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నారు. 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ : జెన్‌కో థర్మల్ కేంద్రాలను పూర్తి సామర్థ్యం మేర నడపాలని అధికారులు యోచిస్తున్నారు. ప్రస్తుతం రోజువారీ డిమాండ్‌లో జెన్‌కో నుంచి 45 నుంచి 48 శాతం మాత్రమే విద్యుత్ వస్తోంది. అదే కనీసం 5 వేల 800 గ్రాస్ కెలోరిఫిక్ వాల్యూ ఉన్న నాణ్యమైన బొగ్గును వాడితే థర్మల్ కేంద్రాల ద్వారా 80 శాతం విద్యుత్ ఉత్పత్తి వస్తుంది. ఇక్కడ అదనంగా వస్తే, ఆ మేరకు బహిరంగ మార్కెట్‌లో కొనుగోళ్లు తగ్గించుకోవచ్చు. మొత్తంగా జెన్‌కో థర్మల్ కేంద్రాల్లో ఉత్పాదక సామర్థ్యం 85 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విజయవాడ వీటీపీఎస్‌లో 800, కృష్ణపట్నంలో 800 మెగావాట్ల పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేశారు. దీనివల్ల 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. 625 మెగావాట్ల విద్యుత్ తీసుకునేలా సెంబ్‌కార్ప్‌తో డిస్కంలు ఒప్పందం చేసుకున్నాయి. గతేడాది మార్చి నుంచే ఇది అమలవుతోంది. హిందుజా థర్మల్ కేంద్రంలో 540 మెగావాట్ల రెండో యూనిట్ అందుబాటులోకి వచ్చింది. ఇక్కడి రెండు యూనిట్ల నుంచి 1,080 మెగావాట్ల థర్మల్ విద్యుత్ వస్తోంది. పీక్ డిమాండ్ వేళ ఇతర రాష్ట్రాల నుంచి స్వాపింగ్ విధానంలో 700 మెగావాట్ల విద్యుత్‌ను డిస్కంలు తీసుకుంటున్నాయి. తద్వారా అధిక ధరకు కొనుగోళ్లను నియంత్రించడం సాధ్యమైంది. రెండు విడతల్లో 3 వేల మెగావాట్ : ఒక్కోసారి పీక్ డిమాండ్ వేళల్లో అవసరాన్ని బట్టి డిస్కంలు యూనిట్ విద్యుత్‌ను 15 రూపాయలకు కొంటున్నాయి. ఆ సమయంలో సొంత ప్లాంట్లలో విద్యుత్ అందుబాటులో ఉంటే, కొనుగోలు వ్యయం బాగా తగ్గించవచ్చు. వచ్చే ఏడాదిలోగా రెండు విడతల్లో 3 వేల మెగావాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టులు అందుబాటులోకి రానున్నాయి. వీటికి ఇంధన శాఖ ఇప్పటికే టెండర్లు పిలిచింది. ఇవి సాకారమైతే ఉదయం, సాయంత్రం పీక్ డిమాండ్ వేళల్లో విద్యుత్ లభ్యత పెరుగుతుంది.ఎగువ సీలేరులో ప్రతిపాదించిన పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టు మూణ్నాలుగేళ్లలో అందుబాటులోకి రానుంది. దీనిద్వారా పీక్ డిమాండ్ వేళ 1,350 మెగావాట్ల విద్యుత్ డిస్కంలకు అందనుంది. పగటి వేళ సుమారు 1,500 మెగావాట్ల సౌర విద్యుత్ మిగులు ఉంటోంది. దీన్ని బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టుకు వినియోగించనున్నారు.

# గ్రీన్ అమ్మోనియా' భవిష్యత్తులో పెనుమార్పునకు నాంది

మొదటి పేజి తరువాయి

ఇది చరిత్ర సృష్టించనుందని అన్నారు. భవిష్యత్తు మొత్తం గ్రీన్ ఎనర్జీదేనని, ఈ క్రమంలో గ్రీన్ అమ్మోనియా కీలక పాత్ర పోషించనుందని చంద్రబాబు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. "2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాతో మరో ముందడుగు వేస్తున్నాం. 2027 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది" అని ఆయన ప్రకటించారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతోందని, కాలుష్యం కారణంగా సముద్ర జీవావరణంలో పెను మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న సహజ వనరులు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ఎంతో అనుకూలమని ముఖ్యమంత్రి తెలిపారు. వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం, రానున్న 20 పోర్టులు, రాష్ట్రంలో పుష్కలంగా లభించే సౌర, పవన విద్యుత్ వనరులు మనకు వరమని పేర్కొన్నారు. సాంస్కృతిక విలువలను




కాపాడుకుంటూనే, ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా సొంత ఊరిని మర్చిపోకూడదని హితవు పలికారు. గొప్ప ఆలోచనలను ఆచరణలో పెట్టేవారు అరుదుగా ఉంటారని, అలాంటి వారిలో పారిశ్రామికవేత్త చలమలశెట్టి అనిల్ ఒకరని ప్రశంసించారు. గతంలో ఎన్టీఆర్ చొరవతోనే కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ పరిశ్రమ వచ్చిందని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఈ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుతో కాకినాడ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ఏ నిర్ణయాన్నైనా తక్షణమే అమలు చేస్తుందని స్పష్టం చేశారు. "2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చూడాలన్నదే నా ఆకాంక్ష. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుంది. ప్రకృతి సేద్యం పెరగడమే మనందరి ఆరోగ్యానికి శ్రీరామరక్ష" అని అన్నారు. రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే వీలుంటుందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గొప్ప బలాన్ని ఇస్తుందని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, కాకినాడ ప్రాంతం ఒక కీలక పారిశ్రామిక, హరిత ఇంధన కేంద్రంగా అభివృద్ధి చెందనుంది.

# హనుమంతుడి చుట్టూ ప్రదక్షిణలు చేసిన కుక్కకు పూజలు..

రీసెంట్‌గా ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ జిల్లాలో హనుమంతుడి ఆలయంలో ఓ కుక్క విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేసిన సంగతి తెలిసిందే. మూడు రోజులుగా కుక్క ఆగకుండా హనుమంతుడి చుట్టూ తిరుగుతూనే ఉంది.రీసెంట్‌గా ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్ జిల్లాలో హనుమంతుడి ఆలయంలో ఓ కుక్క విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేసిన సంగతి తెలిసిందే. మూడు రోజులుగా కుక్క ఆగకుండా హనుమంతుడి చుట్టూ తిరుగుతూనే ఉంది. సోమవారం తెల్లవారుజామున తిరగటం మొదలుపెట్టగా అవిశ్రాంతంగా ప్రదక్షిణలు చేసి ఆలయంలోనే ఓ పక్కన కూర్చుంది. అయితే దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో చాలా



మంది భక్తులు ఆలయానికి చేరుకుని కుక్కకు పూజలు చేయడం మొదలుపెట్టారు. వందల్లో కాకుండా ఏకంగా వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తుండటంతో అధికారులు సైతం సౌకర్యాలు కల్పిస్తున్నారు. అయితే మొదట రేబిస్ కారణంగా కుక్కలు గుండ్రగా తిరుగుతాయని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు హెచ్చరించగా వైద్యుల బృంధం అక్కకు వెళ్లి అన్ని రకాల పరీక్షలు నిర్వహించింది. కుక్కకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నట్టు నిర్ధారణ కాకపోవడంతో ఈ ఘటన ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక భక్తులు కుక్కకు పూజలు చేయడంపై కొందరు విమర్శలు చేస్తుంటే భక్తులు మాత్రం అది హనుమంతుడిపై భక్తితోనే అలా తిరిగిందని చెబుతున్నారు.

# సంపాదకీయం

## పోరు వీరుల సమైక్య గానం

ఫైజ్ అహ్మద్ ఫైజ్ అంటే మెదిలే మొట్టమొదటి క్వాలిటీ -- ప్రేమ, విప్లవం. ప్రేమ అన్నది జీవితంలో అంతకంటే పెద్ద బాదరబందీ లేని వాడికి జీవితాన్ని రొమాంటిసైజ్ చేసుకోడానికి మాత్రం... ఫైజ్ అహ్మద్ ఫైజ్ అంటే మెదిలే మొట్టమొదటి క్వాలిటీ -- ప్రేమ, విప్లవం. ప్రేమ అన్నది జీవితంలో అంతకంటే పెద్ద బాదరబందీ లేని వాడికి జీవితాన్ని రొమాంటిసైజ్ చేసుకోడానికి మాత్రం పనికి వచ్చే విషయం (మగ ఆడ మధ్య ఉండే ఎమోషన్ గురించి మాత్రమే ఇక్కడ మాట్లాడుతుంది). లేదా ఇంకొంత ఉపయోగకరంగా జీవితంలో ఒక తోడు వెతుక్కోడానికి అడుగులు వేసేవాళ్ళకు అవసరమైన ఎమోషన్. కాని ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఈ ప్రైవేట్ ఎమోషన్‌పై పుట్టినంత కవిత్వం, సినిమాలు, కథలు మరే ఇతర ఎమోషన్ మీదా పుట్టలేదు. అయితే ఫైజ్ గొప్పతనం ఏంటంటే -- ఒక నిర్బంధ రాజ్యంలో ఉన్నప్పుడూ, ఒక తిరుగుబాటు ప్రేరేపించే అవసరమున్న సందర్భంలో ఉన్నప్పుడూ ఈ ప్రేమ ఎలా వ్యక్తీకరించబడుతుంది అన్నది ఆయన ఇతివృత్తం. 'ఇష్క్', 'ఇంక్విలాబ్'ల కలగలిపి కొత్త ఎమోషన్‌ను కనుగొన్న కవి ఫైజ్ అహ్మద్. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో జన్మించిన ఫైజ్ అహ్మద్ పాకిస్థాన్ కమ్యూనిస్ట్ పార్టీకి దగ్గరగా పని చేసే 'ప్రొగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్'లో నాయకత్వ స్థానంలో పని చేసాడు. అందుకు బహుమానంగా పాకిస్థాన్ ప్రభుత్వం అతనిపై రావల్పిండి కుట్ర కేసు మోపి నాలుగేళ్ళపాటు అక్రమంగా జైలులో ఉంచింది. ఆ జైలు నుండి ఎన్నో అద్భుతమైన కవితలు వెలువడ్డాయి. వాటినే మన దేశ ఆదివాసీ బడుగు వర్గాల సంక్షేమకాంక్షి ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా తాను జైలులో ఉన్నప్పుడు తెలుగు చేశాడు. అదే ఈ పుస్తకం. జీఎన్ సాయిబాబా స్వయానా కవి. ఈ అనువాదం అతనికీ, ఫైజ్‌కూ మధ్య ఒక మమేకం వల్ల పుట్టింది. "అర్ధరాత్రి, జాబిలి, అచేతన స్థితి---/ అస్తిత్వమంతా ఒంటరితనం సంతరించుకుంది/ దట్టమైన వృక్షాల తలల మీద/ అలసిన వెన్నెల స్వరం నిద్రపోతోంది..." ఇలా అచేతన స్థితిలో, "సమ్మోహన రాగాలలో మత్తుగొలిపించే స్వరాలు పలుకుతున్నాయి --- ఆశ, స్వప్నం, నీ సుందర వదనం" అంటూ నిస్సహాయంగా ప్రేమను పలికిస్తాడు ఫైజ్. "ప్రేయసిని కలిసే ఆనందమే కాకుండా/ ప్రపంచంలో ఇంకా ఎన్నో విషాదాలూ సౌఖ్యాలూ ఉన్నాయి/ మునపటిలానే నిన్ను ప్రేమించమని నన్ను అడగకు ప్రియా" అని వ్యక్తుల మధ్య ప్రేమను ఒక విశాలమైన విజన్ ముందు సరండర్ చేస్తాడు. హృదయానికి "మళ్లీ ఒకసారి సంభాళించుకునే సిద్ధాంతాన్ని ప్రభోధించు/ మరోసారి సగాన్నీ పరిచయానికి పెట్టే నిర్దయాన్నీ వదిలిపెట్టు/ రండి, ఎందుకంటే ఈ రోజు ప్రేమ కథ మొదలైంది/ ప్రేమ కథల అంతం మీద ఇప్పుడు కథనాలు వినిపిద్దాం రండి". -- ప్రేమ మీద కాదు, ప్రేమ కథల అంతం గురించి కథనాలు వినిపించడం అంటే -- ప్రేమ కోసం అర్రులు జాచే మనస్సులు నిర్బంధంలో ఎలా మూగవోతాయో హృదయాన్ని తాకే ఒక హింసను వ్యక్తీకరిస్తాడు. ఈ కవిత్వ పుస్తకంలో ఎంతో విషాదం ఉంది, ఎంతో విరహం ఉంది, ఎంతో నిరసన ఉంది, ఎంతో తిరుగుబాటు ఉంది. ఫైజ్ అహ్మద్ ఫైజ్ కవిత్వంలో ఉన్న ఎమ్ఖుజూష్ట్రశీతీఅఝుశ్రీ తీవంఅర్ఖుఅషెవ ను పట్టడంలో అనువాదకర్త చాలా వరకు సక్సెస్ అయ్యాడనే చెప్పవచ్చు. సాధారణంగా అనువాదాల్లో కవిత్వం గాఢతను కోల్పోతుంది. అది తప్పనిసరి. ఇక్కడ అనువాదకర్త ఆ సారం పోకుండా తెలుగులో ప్రతిబింబించేందుకు ప్రయత్నించాడు. ఇందులో "కొట్టు" "చంపు" "తుపాకీ పేల్చు" "గునపం దింపు" లాంటి అట్టహాస ప్రతిఘటన భాష ఉండదు. స్మూత్‌గా రోల్ అవుతున్న భాషతో ఈ స్థితిగతులను వదిలించుకోవాలి అనే ఒక తృష్ణను ప్రేరేపించే విధానం మనసుకు తెలిసిపోతుంది. సాయిబాబాకు లేని అనారోగ్యం లేదు. లివర్, పేంక్రియాస్, గుండె, ఊపిరితిత్తులు -- ప్రతి అవయవం కూడా జైలు పరిస్థితులకు తల ఒగ్గి అనారోగ్యం పాలయ్యాయి. కాని మనస్సు మాత్రం పటిష్టమైన ఆరోగ్యం తోనే ఉండింది. జైలు జీవితంలో సరైన బాత్‌రూమ్ కూడా లేని పరిస్థితుల్లో, తొమ్మిదేళ్ళు ప్రతిక్షణం తాను ప్రేమించి పెళ్ళి చేసుకున్న వసంత గారిని, తనఒకే పాప మంజీరాను మిస్ అవుతూనే ఉన్నారు సాయిబాబా. అనుక్షణం ఆ కఠిన పరిస్థితుల మధ్య-- జైలు గోడల మధ్య -- ఈ సమాజం కోసం తన మెదడుకు పని పెడుతూనే ఉన్నారు. జైల్లో ఉన్నప్పుడు ఎంగుగీ కవిత్వాన్ని కూడా అనువాదం చేసాడు. అలాగే "నేను చావును నిరాకరిస్తున్నా" అని తన స్వంత కవితా సంకలనం కూడా రాసాడు. ఈ పుస్తకానికి సాయిబాబా కూతురు మంజీర ముందుమాట రాసింది. ఈ కవిత్వం అంతా ఒక అనుభవం అయితే ఈ ముందుమాటలో గుండెకోత ఒక ఎత్తు. ఈ ఎమోషన్ గురించి ఇక్కడ విడదీసి రాసి దానిని పల్చబరచకూడదు. అది పుస్తకం కొని, నిశ్శబ్దమైన గదిలో ఒంటరిగా కూర్చుని -- చదివి అనుభూతి పొందాల్సిందే! ఈ పుస్తకం ఒక నిరసన, ఒక ప్రేమ కావ్యం, ఒక ప్రతిఘటన సమాహారం ఒకటే కాదు రెండు సంస్కృతుల, రెండు విభిన్న కాల సమయాల, ఇద్దరి పోరు వీరుల సమైక్యగానం!

## ప్రగతి విస్తరణకు జల మార్గాలు

జలమార్గాలు అతి ప్రాచీనమైన రవాణా సాధనాలు. రోడ్లు, రైళ్లు, విమానాలు లేని రోజుల్లో మన పూర్వీకుల ప్రయాణాలు, సరకుల రవాణా నదీనదాలు, వాగులు, వంకలు, ఏర్లు, కాలువలు తదితరాల ద్వారా సముద్రానికి అనుసంధానమై సాగేవి. ఆ జల మార్గాలు మన ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టుగా ఉండేవి. కాలక్రమంలో కనుమరుగైన ఆ వనరులను పునరుద్ధరించుకుంటే సంపద సృష్టికి అవి ఎంతో అక్కరకొస్తాయి. వివిధ ప్రాంతాల ప్రజల్ని, భిన్న సంస్కృతుల్ని మమేకం చేసి వర్తక, వాణిజ్య, కళాత్మక సంబంధాల్ని విస్తరించుకుంటూ సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని మన పూర్వీకులు సాకారం చేశారు. జల మార్గాల ద్వారా ద్వీపాంతర, ఖండాంతర వలసల్ని ప్రోత్సహించి ఆయా ప్రాంతాల ఆర్థిక పరిపుష్టికి పునాదులు వేశారు. ప్రాచీన రేవుల ప్రస్తావన పరంగా రాష్ట్ర రాజధాని అమరావతికి సమీపంలో 'ధరణికోట' చారిత్రక ప్రసిద్ధి పొందింది. శాతవాహనుల రాజధానిగా విలసిల్లిన పట్టణమది. దీన్ని ధాన్యకటకం అనీ పిలిచేవారు. ధరణికోట ప్రపంచ ప్రముఖ వాణిజ్య, వ్యాపార కేంద్రంగా ప్రాధాన్యం సంతరించుకుంది. రెండువేల సంవత్సరాల క్రితమే ఇక్కడ ఒక ఇన్‌ల్యాండ్ పోర్టు (భూతల రేవు) ఉన్నట్లుగా పురావస్తు సర్వేల్లో బయటపడింది. పెద్ద బండరాయిని తొలచి నిర్మించిన సొరంగం ద్వారా కృష్ణా నదిని కలుపుతూ రవాణా మార్గం ఏర్పాటు చేశారు. నదీ ముఖద్వారం దగ్గర ఈ కాలువకు ఇరువైపులా సరకుల్ని ఎత్తడానికి, దించడానికి అనువుగా కర్రలతో కట్టిన ప్లాట్‌ఫారాలు తవ్వకాల్లో వెలుగుచూశాయి. ఇప్పుడు మనం నదుల్ని అనుసంధానం చేస్తున్నట్లు, ఆ రోజుల్లో కాలువలు, నదులను సముద్రయానానికి అనువుగా ఏకీకృతం చేసినట్లు అవగతమవుతుంది. ఆగ్నేయాసియా, పశ్చిమాసియా దేశాలతో ధరణికోటకు వాణిజ్య సంబంధాలు ఉన్నట్లు రుజువయ్యింది.

సుదూర తీరాల నుంచి...

నేటి మచిలీపట్నం (నాటి మసులా) ముఖద్వారానికి ఆనుకుని ఉన్న 'ఘంటసాల' దగ్గర ప్రవహించే ఉప్పుటేరు ప్రవాహం ఆ గ్రామాన్ని సముద్రానికి కలుపుతూ ఉండేది. అప్పట్లో ఈ ప్రాంతం వస్త్ర పరిశ్రమకు ప్రసిద్ధి. కృష్ణా-గోదావరి మైదాన ప్రాంతాల్లో ధాన్యం విస్తారంగా పండేది. ఘంటసాల ఓడరేవు నుంచి ధాన్యం, వస్త్రాలు ఎగుమతి అయ్యేవి. నౌకా చిత్రాలున్న శాతవాహన నాణేలు, రోమన్ల బంగారు నాణేలు పురాతత్వ తవ్వకాల్లో విరివిగా దొరికాయి. దీన్ని బట్టి ఈ ప్రాంతం ఆ రోజుల్లోనే రోమ్ సామ్రాజ్యంతో వర్తక, వాణిజ్యం జరిపినట్లు రుజువవుతోంది. కాలక్రమేణా సముద్ర మట్టం కుంచించుకుపోవటంతో ఈ ఓడరేవు కనుమరుగైంది. కాకినాడకు సమీపంలోని పిఠాపురంలో జరిపిన తవ్వకాల్లో 'పితుండా' అనే పాత రేవు బయటపడింది. దీన్నుంచి 'చంపా' (నేటి కంపూచియా) దేశంతో వర్తక సంబంధాలు నెరిపినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. వస్త్ర పరిశ్రమకు పితుండా ప్రసిద్ధి. కాకతీయ రాజైన గణపతి దేవుడు బాపట్ల సమీపంలోని మోటుపల్లి రేవు ద్వారా సముద్రయానాన్ని బాగా ప్రోత్సహించినట్లు అక్కడి శిలాశాసనమే చెబుతోంది. సరకుల రవాణాతో పాటు సముద్ర ప్రయాణికుల కోసం నౌకలు చైనా నుంచి ఇక్కడికి వచ్చేవని తెలుస్తోంది. ఒంగోలు సమీపాన ఉన్న 'కొత్తపట్నం' క్రీకు(కయ్య)లో కృత్రిమ రవాణా కాలువ తీర ప్రాంతాన్ని సముద్రంతో కలిపేదని చరిత్ర చెబుతోంది. పెద్ద ఓడలు ఇక్కడికి వచ్చేవట. ఇక 'కోరింగ, తాళ్లరేవు'లు ప్రత్యేకతను సంతరించుకున్న పోర్టు సిటీలు. కాకినాడ రేవు కంటే ముందే ఇక్కడ వాణిజ్యం వెల్లివిరిసినట్లు తెలుస్తోంది. నౌకా నిర్మాణం, మరమ్మతుల సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ వాణిజ్య కేంద్రాలు ఇంగ్లాండ్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, పోర్చుగల్ దేశాలతో సంబంధాలు నెరిపాయి. సముద్రయానానికి పనికొచ్చే భారీ తాళ్ల తయారీ కేంద్రంగా 'తాళ్లరేవు' ప్రసిద్ధి చెందింది. కోరింగతో అనుసంధానమై మయన్మార్, కలకత్తా ఓడరేవులతో పోటీపడి వర్తక వాణిజ్యాలు ఇక్కడ సాగేవని సమాచారం. 1839లో వచ్చిన పెను తుపాను ధాటికి ఈ జంట పోర్టులు కొట్టుకుని పోయాయి. 1805లో కోరింగలో ఏర్పాటు చేసిన లైట్‌హౌస్ నేడు శిథిలావస్థలో ఉంది. ఇక ఉత్తరాంధ్ర తీరంలో వంశధార నదీ ముఖద్వారాన ఉన్న 'కాళింగపట్నం' ఓడరేవు చెప్పుకోదగ్గ ప్రాచీన వాణిజ్య కేంద్రం. తూర్పు గంగై రాజుల రాజధానిగా, కాళింగుల పట్టణంగా అది వినుతికెక్కింది. నాగర్లపేట తవ్వకాల్లో బయటపడ్డ ఆధారాల ప్రకారం 'దంతపుర' అనే మరో పురాతన రేవు ఇప్పటి శ్రీకాకుళం రైల్వేస్టేషన్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. తామ్రలిప్తి (పశ్చిమ్ బెంగాల్), మయన్మార్, శ్రీలంక, మలేసియా దేశాలతో అక్కడి నుంచి వర్తక, వ్యాపారాలు సాగిన దాఖలాలు ఉన్నాయి. ఇసుక భారీగా మేట వేయడం, నిర్వహణ లోపాలతో కాలక్రమేణా ఈ రేవులు వాడుకలో లేకుండా పోయాయి.



### ఎంతో అనుకూలం

భౌగోళికంగా చూస్తే దేశం మూడు వైపులా బంగాళాఖాతం, అరేబియా సముద్రం, ఈ రెండింటిని కలుపుతూ హిందూ మహాసముద్రం వ్యాపించి ఉన్నాయి. 11,098.81 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీర ప్రాంతం మనకు ప్రకృతి ప్రసాదించిన వరం. నదులన్నీ తీర మైదాన ప్రాంతాల్లో ప్రవహించి సముద్రాల్లో కలిసిపోతున్నాయి. ఈ తీరం వెంబడి 165కు పైగా చిన్న, మధ్య తరహా ఓడరేవులు ఉన్నాయి. ఏపీకి దాదాపు 1,053.07 కిలోమీటర్ల పొడవైన తీర ప్రాంతం ఉంది. మైదాన ప్రాంతాల్లో ప్రవహిస్తున్న గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, వంశధార నదులు జాతీయ, అంతర్జాతీయ జల రవాణాకు, నౌకాయాన పరిశ్రమలకు, ఓడరేవుల నిర్మాణానికి, అంతర్గత జల, తీర ప్రాంత రవాణాకు ఎంతో అనుకూలం. గొలుసుకట్టుగా ఈ జలరవాణా వ్యవస్థను కలుపుతూ పోవాలి. నదుల అనుసంధానానికి అనుబంధంగా కాలువలూ నదుల్ని సముద్రంతో కలుపుతూ నౌకాయానానికీ పెద్దపీట వేయాలి. ఇది రాష్ట్ర, దేశ సర్వతోముఖాభివృద్ధికి విశేషంగా దోహదపడుతుంది. ఈ దిశలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికే వేస్తున్న అడుగులు మరింత వేగవంతం కావాలి.

## పాలమూరు డీపీఆర్ వాపస్ పాపం కేంద్రానిదే!

### దక్షిణ కాశీ కాళేశ్వరాన్ని ముంచే ప్రతిపాదన-3

కాళేశ్వరాన్ని కేసీఆర్ పూర్తి చేసి పాలమూరును నిర్లక్ష్యం చేసినారని, 27 వేల కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వకుండా వదిలిపెట్టేశారని, ఒక్క ఎకరానికి నీరివ్వలేదని, కేసీఆర్ హయాంలోనే పాలమూరు డీపీఆర్ వాపస్ వచ్చిందని, ఒక్క అనుమతి కూడా రాలేదని ప్రభుత్వ పెద్దలు జనవరి 2న అసెంబ్లీలో అన్నమాటలు కదా! మక్కీకి మక్కీ ఇవే మాటలు జనవరి 6న బీజేపీ మేధావి వెదిరె శ్రీరాం కూడా అన్నారు. వ్యవహారం చూస్తే.. అందరూ కూడబలుక్కొని ఒకే మాట మాట్లాడుదాం అనుకున్నట్టుగా ఉన్నది. ఈ మాటలతో పాటూ పాలమూరు ప్రాజెక్టుకు హైడ్రాలజీ, పర్యావరణ అనుమతులు రాలేదని కూడా అన్నారు. హైడ్రాలజీ అనుమతి రాని మాట నిజమే. అయితే కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిపుణుల సలహా కమిటీ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి ఇవ్వవచ్చునని సిఫారసు చేసిన సంగతిని మాత్రం మరుగున పెట్టారు ఈ అపర మేధావి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కథ ఉమ్మడి రాష్ట్రంలో 2009లోనే మొదలయ్యింది. తెలంగాణా విశ్రాంత ఇంజినీర్ల సంఘం తయారుచేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రాథమిక నివేదికను శాసనసభ ఎన్నికలకు రెండు నెలల ముందు ఆనాటి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు విఠల్‌రావు గారి సారథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు 4.2.2009న అందజేయడం జరిగింది. ఆ నివేదికపై 'జూశ్రీ.×అజవర్‌అస్త్రుఫ్వ' అని వైఎస్సార్ స్వయంగా రాసి సంతకం చేసినారు. ఆ లేఖను సీఎం కార్యాలయం అదేరోజు సాగునీటి శాఖ కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్‌కి పంపించింది. ఎన్నికల్లో గెలిచి వైఎస్సార్ రెండవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. కాని పాలమూరు దస్త్రం గతి ఏమయ్యిందో పట్టించుకున్నవారు లేరు. ఐదేండ్ల తర్వాత కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం 2014 ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రాజెక్టు సర్వే కోసం జీవో నెంబరు 72ను 8.8.2013న జారీ చేసింది. జీవో అయితే జారీ అయ్యింది కానీ పని మాత్రం మొదలు కాలేదు. దస్త్రం మళ్ళీ అటకెక్కింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే ప్రభుత్వం చేసిన మొదటి పనే ఉమ్మడి రాష్ట్రంలో శాంక్షన్ అయి అటకమీద దుమ్ము పేరుకుపోయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు దస్త్రాన్ని కిందకు దించి, ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ వారి అధీనంలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (జుూజ×- ఎస్కీ) వారిచే సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారు చేయించడానికి రూ.5.71 కోట్లను మంజూరు చేస్తూ జీవో నంబరు 69ని తేదీ 1.8.2014న జారీచేసింది. ఆనాటికి కాళేశ్వరం ఇంకా రంగంలోకి రానేలేదు. అంటే కాళేశ్వరం కంటే ముందే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు మొదలు పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. మూడునెలల తర్వాత అక్టోబర్ 2014లో ఎస్కీ వారు తయారుచేసిన ముసాయిదా నివేదికలోని ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి స్థాయిలో ప్రభుత్వ సలహాదారు దివంగత ఆర్ విద్యాసాగర్ రావు, సాగునీటి శాఖ సీనియర్ ఇంజనీర్లు, తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల సంఘం ప్రతినిధులు, ఎస్కీ ఇంజనీర్లతో, సాగునీటి మంత్రి తన్నీరు హరీష్ రావు, ఇరిగేషన్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్కే జోషి గార్ల సమక్షంలో కూలంకషంగా సమీక్ష జరిగింది. ఇందులో జూరాల జలాశయం నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోసి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో 10 లక్షల ఎకరాలకు సాగునీరు, దారిపొడుగునా గ్రామాలకు తాగునీరు అందించాలని ప్రతిపాదించారు. జూరాల నుంచి నీటిని ఎత్తిపోసి నిల్వ చేసేందుకు ప్రతిపాదించిన మూడు జలాశయాల్లో.. కోయిల్‌కొండ (76 టీఎంసీ), గండీడ్ (35 టీఎంసీ), లక్ష్మీదేవిపల్లి (10 టీఎంసీ) -- భారీ ముంపు ఉన్నట్టు గుర్తించారు. ఈ మూడు జలాశయాల్లో మొత్తం 47 గ్రామాలు,16,342 ఇండ్లు, 80 వేల ఎకరాల భూమి ముంపునకు గురవుతాయి. 84,444 జనాభా నిర్వాసితులు అవుతారు. కఠినమైన పర్యావరణ చట్టాలు, భూసేకరణ, పునరావాస చట్టాలు అమల్లో ఉన్నఈ కాలంలో ఇంత భారీ ముంపుతో ప్రాజెక్టు నిర్మించడం కష్టసాధ్యమని, ఈ భారీ ముంపును గణనీయంగా తగ్గించాలని సమీక్షలో ఏకాభిప్రాయం వ్యక్తం అయ్యింది. నీటిని ఎత్తిపోసే జూరాల సోర్సుపై కూడా సమావేశంలో విస్తృతమైన చర్చ జరిగింది. జూరాల అప్పటికే ఒక లక్ష ఎకరాల స్వంత ఆయకట్టుతో పాటు 2 లక్షల ఎకరాల నెట్టెంపాడు ఆయకట్టుకు, 2 లక్షల ఎకరాల భీమా ఆయకట్టుకు, 38 వేల ఎకరాల కోయిల్‌సాగర్ ఆయకట్టుకు, మహబూబ్‌నగర్ తదితర పట్టణాలకు, గ్రామాలకు, తాగునీరు అందించే భారాన్ని మోస్తున్నది. దీనిపై రోజుకు 2 టీఎంసీల నీటిని తోడే పాలమూరు-రంగారెడ్డి లాంటి భారీ ప్రాజెక్టు భారాన్ని మోపితే జూరాల మీద ఆధారపడిన ప్రాజెక్టులకే కాదు పాలమూరు ప్రాజెక్టు కూడా నీటి లభ్యత లేక చతికిల పడిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం అయ్యింది. అక్కడ రోజుకు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకోవడానికి వరద కూడా 23 రోజులకు మించి ఉండదని ఎస్కీ వారు అంచనా వేశారు. కేసీఆర్ హయాంలో డీపీఆర్ వాపస్ వస్తే ఈ అనుమతులన్నీఎట్లా వచ్చినాయో విమర్శకులు ప్రజలకు వివరణ ఇవ్వాలి. జూూజ సిఫారసు రాగానే ఇక పర్యావరణ అనుమతి రావడం ఖాయం అన్న భావనతో ప్రభుత్వం సెప్టెంబర్ 2023లో కాలువల తవ్వకానికి టెండర్లు పిలిచింది. కేంద్ర సంస్థల నుండి అనుమతుల జారీ ప్రక్రియ కొనసాగుతుండగానే కేంద్ర ప్రభుత్వం సెక్షన్ 3 కింద అదనపు ఎశీ=ను బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు నివేదిస్తూ 6.11.2023న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ స్వల్ప కాలంలోనే 70 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి రోజుకు 2.3 టీఎంసీల నీటిని ఎత్తిపోసే భారీ ఎత్తిపోతల వ్యవస్థను ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. కృష్ణా జలాలకు అదనంగా తుంగభద్ర నుంచి 450-600 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయానికి చేరుతాయి. అవసరం ఉన్నప్పుడు వాడుకోవడానికి శ్రీశైలం జలాశయంలో 150 టీఎంసీల ఝుతీతీఎ-శీజవతీ ర్‌శీఝుస్త్రవని బచావత్ ట్రిబ్యునల్ అనుమతించింది. ఈ అంశాలన్నిటి నేపథ్యంలో, వేల కోట్లు ఖర్చు పెట్టే ప్రాజెక్టు సాఫల్యతను పెంచడానికి సోర్సును 7 టీఎంసీల జూరాల నుంచి 215 టీఎంసీల శ్రీశైలం జలాశయానికి మార్చాలని కూడా నిర్ణయం జరిగినది. అన్ని అధ్యయనాల తర్వాత సాంకేతిక అవసరాలను, ముంపును దృష్టిలో పెట్టుకొని నీటి సోర్సును జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడమే సరైందని అందరూ స్వాగతించారు. పైన పేర్కొన్న నిర్ణయాలను పరిగణనలోనికి తీసుకొని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రీ-డిజైన్ చెయ్యాలని ప్రాజెక్టు డీపీఆర్ తయారుచేస్తున్న ఎస్కీవారిని ప్రభుత్వం ఆదేశించింది. రీ-డిజైన్ అనంతరం ప్రాజెక్టు ప్రతిపాదనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. 1) నీటి సోర్స్ జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి మార్చడం, 2) ఆరు కొత్త జలాశయాలను ప్రతిపాదించడం, 3) ఆయకట్టు 10 లక్షల ఎకరాల నుంచి 12.30 లక్షల ఎకరాలకు పెంచడం, 4) గతంలో కంటే ముంపు గణనీయంగా తగ్గించడం. 90 టీఎంసీల నీటిని శ్రీశైలం జలాశయం నుంచి ఎత్తిపోసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 7 లక్షల ఎకరాలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 5 లక్షల ఎకరాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30 వేల ఎకరాలు.. మొత్తం 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి, 70 మండలాల్లో 1,226 గ్రామాలకు తాగునీరు అందించడానికి ప్రతిపాదనలు తుదిరూపం తీ సుకున్నాయి. రీ-డిజైన్ తర్వాత నీటి నిల్వ సా మర్థ్యం 121 టీఎంసీల నుంచి 68 టీఎంసీలకు తగ్గించడంతో ముంపు ప్రభావం గణనీయంగా తగ్గిపోయింది. ముంపు గ్రామాలు 47 నుంచి 3o20 తండాలకు, ముంపు బారిన పడే భూ మి 80 వేల నుంచి 50 వేల ఎకరాలకు, జనా భా 84 వేల



## మలుపు తిరిగిన మహా రాజకీయం

ఆరు దశాబ్దాలుగా మహారాష్ట్ర రాజకీయాలలో చక్రం తిప్పిన శివసేనను చీల్చిన సంతోషం బీజేపీకి ఎంతోకాలం నిలువలేదు. 20 ఏండ్ల క్రితం విడిపోయిన థకరే సోదరులు తిరిగి ఏకమయ్యారు. మరాఠా అస్తిత్వ నినాదం మళ్లీ తెరపైకి వచ్చింది. బీజేపీ నేతృత్వంలోని అధికార మహాయుతి సంకీర్ణ భాగస్వామి ఎన్సీపీ (అజిత్ పవార్) వేరుకుంపటి పెట్టుకుంది. ఏడాది కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల్లో దూసుకుపోయిన బీజేపీ నాయకత్వంలోని మహాయుతి వర్తమాన పరిణామాలతో కలవరపడుతున్నది. ఈనెల 15న జరుగనున్న 29 కార్పొరేషన్ల ఎన్నికలపై కొత్త రాజకీయ సమీకరణల ప్రభావం ఉంటుందా? దశాబ్దాలుగా ఊరిస్తూ వస్తున్న బృహణ్ ముంబై నగరపాలక పీఠం బీజేపీ వశమవుతుందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మహారాష్ట్ర అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో మూడింట ఒక వంతు స్థానాలు ఈ 29 కార్పొరేషన్ల పరిధిలోనే ఉన్నాయి. ప్రత్యేకించి దేశ ఆర్థిక రాజధాని ముంబైని గెలుచుకోవాలన్నకృతనిశ్చయంతో రెండేండ్లుగా పావులు కదుపుతోంది బీజేపీ. అందులో భాగంగా దశాబ్దాలుగా ముంబైపై ఏకచ్ఛత్రాధిపత్యం వహిస్తున్న శివసేనను రెండుగా చీల్చి అధికారం నుండి దించేసింది. చీలికవర్గం నాయకుడు ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా మహాయుతి పేరుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. పనిలో పనిగా శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీని చీల్చి చీలికవర్గం నేత అజిత్ పవార్‌కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో బలమైన మరాఠా అస్తిత్వ శక్తులు రెండూ బలహీనమయ్యాయి. ఇదే అదనుగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పట్టు, పైచేయి సాధించిన షిండే, అజిత్ పవార్‌లను ఉపముఖ్యమంత్రులుగా చేసి పక్కన పెట్టేసింది. ఫడ్నవీస్‌కు పగ్గాలు అప్పగించింది. ఈ సంక్రాంతికి జరుగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రత్యేకించి ముంబైలో పాగా వేయడం ద్వారా మహారాష్ట్ర సర్వంసహాధికారాన్ని కైవ సం చేసుకోవచ్చని భావించిన బీజేపీ తాజా రాజకీయ పరిణామాలతో బిత్తరపోయింది. 1966లో పాత్రికేయుడు బాల్ థకరే మరాఠా అస్తిత్వ నినాదంతో శివసేన ప్రారంభించారు. ఐదేండ్లకే మహారాష్ట్ర రాజకీయాలు శాసించే స్థాయికి శివసేన చేరుకుంది. ప్రత్యేకించి రాజధాని ముంబై నగరంలో తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించింది. హిందుత్వ భావసారూప్యతతో దగ్గరైనా ఏనాడూ శివసేనను దాటి వెళ్ళే సాహసం చేయలేక పోయింది బీజేపీ. బాల్ థకరే బతికున్నంత కాలం మహారాష్ట్రలో ప్రత్యేకించి ముంబైలో ఆయన చెప్పిందే వేదం. అయితే తమ్ముని కుమారుడు రాజ్ థక్రే



2006లో శివసేనను వీడి మహారాష్ట్ర నవనిర్మాణ సేన ఏర్పాటు చేశారు. దాంతో శివసేన ఒక కుదుపునకు గురయింది. 2012లో బాల్ థకరే మరణించాక ఆయన కుమారుడు ఉద్ధవ్ థకరే శివసేనకు నాయకత్వం వహించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్ధవ్ నేతృత్వంలో శివసేన, కాంగ్రెస్, ఎన్సీపి సంకీర్ణం విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. శివసేన నుంచి బీజేపీ విడిపోయి బయటకు వచ్చిన ఏక్‌నాథ్ షిండే మద్దతుతో ముఖ్యమంత్రి అయ్యారు. అజిత్ పవార్ నాయకత్వంలో ఎన్సీపీ చీలిక వర్గం కూడా పంచన చేరింది. వడ్డించే వాళ్ళు తనవాళ్ళే కదా. ఇంకేముంది అసలైన శివసేన, ఎన్సీపీ అవేనంటూ ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. ఆ పార్టీలకు అసల్‌దార్ అధినేతలైన ఉద్ధవ్ థక్రే, శరద్ పవార్ తమ పార్టీ పేర్లు సహా ఎన్నికల గుర్తులను సైతం కోల్పోయారు. ఇంత జరిగినా గత లోక్‌సభ ఎన్నికల్లో వారిద్దరి నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 30 లోక్‌సభ స్థానాలను గెల్చుకుంది. బీజేపీ సారథ్యంలోని అధికార మహాయుతి కూటమి 18కే పరిమితమైంది. అయితే ఆరు నెలలకే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా మహాయుతి ఘన విజ యం సాధించింది. అదే ఒరవడిలో గత డిసెంబర్‌లో జరిగిన మున్సిపల్, నగర పంచాయ తీ ఎన్నికల్లో జోరును కొనసాగించింది.

# ఇది కదా మైండ్ బ్లోయింగ్ ఆఫర్ అంటే.. రూ. 8 లక్షల కారు కొంటే.. లైఫ్‌టైం బ్యాటరీ ఫ్రీ..!




దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. కస్టమర్లను ఆకర్షించేందుకు ప్రముఖ కంపెనీలు ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తెస్తోంది. టాటా కంపెనీ ఆ మేరకు త్వరలోనే ఓ ఆఫర్ తెస్తోంది. మరి ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా.. ఓ సారి మీరూ లుక్కేయండి మరి.

దేశంలో ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్ విభాగం గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. పెట్రోల్ కార్లతో పోలిస్తే నెలవారీ పొదుపుతో పాటు, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. జుఎ బ్యాటరీ జీవితకాలం వస్తుందా.? అనే సందేహాలను తీరుస్తూ.. ప్రముఖ కంపెనీలు వివిధ రకాల ఆఫర్లను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ఒక ఎలక్ట్రిక్ కారు ధరలో బ్యాటరీ ధర దాదాపు 60 శాతం ఉంటుంది. సాధారణంగా ఎలక్ట్రిక్ కార్ బ్యాటరీలు ఎనిమిది నుంచి పది సంవత్సరాలు లేదా రెండు లక్షల కిలోమీటర్ల వరకు పనిచేస్తాయి. ఆ తర్వాత కాలక్రమేణా వాటి పరిధి తగ్గుతుంది.

లైఫ్ టైమ్ వారంటీ అంటే సాధారణంగా దేశంలో 15 సంవత్సరాలు ఉంటుంది. మొదటి యజమానికి అపరిమిత కిలోమీటర్ల వరకు కవరేజీని అందిస్తుంది. టాటా మోటార్స్ జుఎ, నెక్సాన్ జుఎ మోడళ్లు త్వరలో జీవితకాల బ్యాటరీ వారంటీని అందించనున్నాయి. టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెహికల్స్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 22 శాతం వృద్ధి సాధించింది. మూడవ త్రైమాసికంలో(అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు), కంపెనీ మొత్తం 1,71,013 వాహనాలను విక్రయించింది. గతేడాది ఇదే సమయంలో 1,39,829 యూనిట్లను విక్రయించింది. గతంతో పోలిస్తే ఇది 22 శాతం వృద్ధి. ఎలక్ట్రిక్ వాహనాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలో కంపెనీలు ఈ మేరకు పలు ఆఫర్లను అందుబాటులోకి తెస్తున్నాయి.

# 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక.. దెబ్బకు తలరాతే మారుతుంది



స్టాక్ మార్కెట్‌లో ఎక్కువగా నష్టాలే వస్తాయి. అస్సలు దాని జోలికి వెళ్లకపోవడమే మంచిదని అంటుంటారు. అయితే 90 శాతం మంది నష్టపోవడానికి ట్రేడింగ్ వర్సెస్ ఇన్వెస్టింగ్‌పై అవగాహన లేకపోవడం, మల్టీబ్యాగర్ స్టాక్స్‌ను గుర్తించడం, స్టాప్ లాస్ మరవడం లాంటివి ప్రధాన కారణాలు.. స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపారాన్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువారీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు. స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ఎణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.


## నెలకు రూ.12 వేలతో చేతికి రూ.20 లక్షలు..

# ఈ పోస్టాఫీస్ అద్భుత స్కీమ్ గురించి తెలుసా..?










చాలామంది పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలంటే స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలని లేదా రిస్క్ తీసుకోవాలని అనుకుంటారు. కానీ ఎటువంటి రిస్క్ లేకుండా ప్రభుత్వ హామీతో చిన్న చిన్న మొత్తాలను పొదుపు చేస్తూ రూ.20 లక్షల భారీ నిధిని నిర్మించవచ్చని మీకు తెలుసా..? పోస్ట్ ఆఫీస్ అందిస్తున్న రికరింగ్ డిపాజిట్ పథకం ద్వారా ఇది సాధ్యమే. మధ్యతరగతి ప్రజలకు, చిన్న వ్యాపారులకు ఈ పథకం ఒక వరప్రసాదంలా మారింది. ఇది కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చే సురక్షితమైన పొదుపు పథకం. ఇందులో ప్రతి నెలా ఒక నిర్ణీత మొత్తాన్ని డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. కేవలం రూ. 100 తోనే మీరు ఖాతా తెరవవచ్చు. 10 ఏళ్లు పైబడిన వారు ఎవరైనా ఈ ఖాతా ప్రారంభించవచ్చు. తల్లిదండ్రులు తమ పిల్లల పేరు మీద కూడా పెట్టుబడి పెట్టవచ్చు.

**1 / 5**

వడ్డీ రేటు - కాలపరిమితి: ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ =ణ పై ప్రభుత్వం 6.7 శాతం వడ్డీని అందిస్తోంది. దీనిని ప్రతి మూడు నెలలకు ఒకసారి లెక్కిస్తారు. ఈ పథకం ప్రాథమిక కాలపరిమితి 5 సంవత్సరాలు. అయితే మీరు కోరుకుంటే మెచ్యూరిటీ తర్వాత మరో 5 ఏళ్లు పొడిగించుకోవచ్చు.

వడ్డీ రేటు - కాలపరిమితి: ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ =ణ పై ప్రభుత్వం 6.7 శాతం వడ్డీని అందిస్తోంది. దీనిని ప్రతి మూడు నెలలకు ఒకసారి లెక్కిస్తారు. ఈ పథకం ప్రాథమిక కాలపరిమితి 5 సంవత్సరాలు. అయితే మీరు కోరుకుంటే మెచ్యూరిటీ తర్వాత మరో 5 ఏళ్లు పొడిగించుకోవచ్చు.

**2 / 5**

రూ. 20 లక్షలు ఎలా..? చిన్న చిన్న మొత్తాలు దీర్ఘకాలంలో ఎలా పెద్ద నిధిగా మారుతాయో ఈ లెక్క చూడండి. మీరు రోజుకు రూ. 400 ఆదా చేస్తే, నెలకు రూ. 12,000 పెట్టుబడి అవుతుంది. అంటే సంవత్సరానికి రూ. 1.44 లక్షలు డిపాజిట్ చేస్తారు. ఇదే విధంగా స్థిరంగా 10 ఏళ్ల పాటు పెట్టుబడి కొనసాగిస్తే, చక్రవడ్డీ ప్రభావంతో మీ పెట్టుబడి, వడ్డీ కలిపి సుమారు రూ. 20 లక్షలకు చేరుకుంటుంది.


**3 / 5**

ఈ పథకం ఎవరికి ప్రత్యేకం: ప్రతి నెలా స్థిరమైన పొదుపు చేయాలనుకునే వారికి, రోజువారీ ఖర్చుల నుండి మిగిలిన చిల్లరను పెద్ద మొత్తంగా మార్చుకోవాలనుకునే వారికి, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో సంబంధం లేకుండా ప్రభుత్వ గ్యారెంటీ కోరుకునే వారికి ఇది మంచి ఆప్షన్.

**4 / 5**

అదనపు ప్రయోజనాలు: ఖాతా తెరిచిన ఒక సంవత్సరం తర్వాత నిబంధనలకు లోబడి మీ డిపాజిట్‌పై రుణం తీసుకోవచ్చు. మీకు ఏదైనా ప్రమాదం జరిగితే మీ డబ్బు సురక్షితంగా మీ కుటుంబానికి అందేలా నామినీ సౌకర్యం ఉంది. పెద్ద మొత్తంలో డబ్బు వెనకేయడానికి ధనవంతులు కావాల్సిన అవసరం లేదు.. ఓర్పు, క్రమశిక్షణ ఉంటే చాలు.

# ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్.. సగం ధరకే ఫోన్లు, ఆఫర్ల వర్షం!




ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్.. సగం ధరకే ఫోన్లు, ఆఫర్ల వర్షం!ఫ్లిప్‌కార్ట్‌లో రిపబ్లిక్ డే సేల్‌లో ప్రారంభం కానుంది.ఆ సేల్ సమయంలో ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లు ఎంపిక చేసిన బ్యాంకుల క్రెడిట్, డెబిట్ కార్డులపై తక్షణ డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, సులభమైన జువీ× సౌకర్యాలను కూడా పొందారు. ఇది ప్లస్, బ్లాక్ సబ్‌స్క్రైబర్‌లకు ముందస్తు యాక్సెస్‌ను కూడా ఇచ్చింది.. ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్ 2026 జనవరి మూడవ వారంలో ప్రారంభం కానుందని కంపెనీ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంలో రాబోయే భారీ సేల్ ఈవెంట్‌కు సంబంధించిన వివరాలను తెలియజేయడానికి ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక మైక్రోసైట్‌ను కూడా ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఈ మైక్రోసైట్ ద్వారా కస్టమర్‌లు సేల్‌లో అందుబాటులో ఉన్న డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్‌లు, డీల్‌ల గురించి ముందస్తు అవగాహన పొందే అవకాశం ఉంటుంది. ఈ రిపబ్లిక్ డే సేల్‌లో ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, బ్లూటూత్ స్పీకర్లు, ట్రూ వైర్‌లెస్ స్టీరియో (ఎఔౌ) ఇయర్‌బడ్‌లు, టాబ్లెట్‌లు, అలాగే రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్‌లు వంటి గృహోపకరణాలు తగ్గింపు ధరలకు లభిస్తాయి. ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులపై భారీ తగ్గింపులు ఉంటాయని ఫ్లిప్‌కార్ట్ సూచించింది. కొత్త సంవత్సరంలో ఎలక్ట్రానిక్స్ కొనాలనుకునే వారికి ఇది మంచి అవకాశంగా మారుతుంది.ఫ్లిప్‌కార్ట్ ప్రత్యేక మైక్రోసైట్‌లో వెల్లడించిన సమాచారం ప్రకారం, రిపబ్లిక్ డే సేల్ 2026 అధికారికంగా జనవరి 17న ప్రారంభమవుతుంది. అయితే, ఫ్లిప్‌కార్ట్ ప్లస్, ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ సభ్యత్వాలు కలిగిన కస్టమర్లకు 24 గంటల ముందుగానే సేల్ ఈవెంట్‌కు యాక్సెస్ ఇస్తుంది. అంటే ఈ సబ్‌స్క్రైబర్లు జనవరి 16 నుండే డిస్కౌంట్లు, ఆఫర్‌లను పొందవచ్చు. జనవరి 26న జరుపుకునే భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ సేల్ జరుగుతోంది.ఈ సేల్‌లో డిస్కౌంట్‌లతో పాటు, బ్యాంక్ ఆఫర్‌లు కూడా ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. ఎణఖీజ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు 10 శాతం తక్షణ డిస్కౌంట్‌తో పాటు సులభమైన జువీ× ఎంపికలను అందిస్తారని ఫ్లిప్‌కార్ట్ తెలిపింది. అంతేకాకుండా, ఎంపిక చేసిన బ్యాంకుల డెబిట్, క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసే వారికి 15 శాతం వరకు తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది. వివిధ స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ గాడ్జెట్స్‌పై భారీ ఆఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే కొన్ని ఫోన్లు, ఇతర ప్రోడక్ట్స్ 50 శాతం డిస్కౌంట్ తో కూడా లభించే అవకాశం ఉంటుంది.

# 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక.. దెబ్బకు తలరాతే మారుతుంది..



స్టాక్ మార్కెట్‌లో ఎక్కువగా నష్టాలే వస్తాయి. అస్సలు దాని జోలికి వెళ్లకపోవడమే మంచిదని అంటుంటారు. అయితే 90 శాతం మంది నష్టపోవడానికి ట్రేడింగ్ వర్సెస్ ఇన్వెస్టింగ్‌పై అవగాహన లేకపోవడం, మల్టీబ్యాగర్ స్టాక్స్‌ను గుర్తించడం, స్టాప్ లాస్ మరవడం లాంటివి ప్రధాన కారణాలు..స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపారాన్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువారీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు.స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ఎణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.

# హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు బిగ్ అలర్ట్.. జనవరి 11న బ్యాంకు సేవల్లో అంతరాయం!




హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తన వినియోగదారులకు అలర్ట్ చేసింది. ఎందుకంటే పలు రకాల బ్యాంకు సేవల్లో అంతరాయం ఏర్పడనున్నట్లు ప్రకటించింది. సిస్టమ్ అప్‌గ్రేడ్ కారణంగా బ్యాంకింగ్ సేవల్లో అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిపింది. ఇప్పటికే వినియోగదారులకు సందేశాలను కూడా పంపింది. మరి ఏ సమయంలోనో తెలుసుకుందాం.. సాధారణంగా బ్యాంకుల సేవల్లో అప్పుడప్పుడు అంతరాయం కలుగుతుంటుంది. ఎందుకంటే సిస్టమ్ అప్‌గ్రేడ్ కారణంగా కొన్ని గంటల పాటు పలు రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన వినియోగదారులను అలర్ట్ చేసింది. బ్యాంకు సేవల్లో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపింది. ఈ అంతరాయాలు సాధారణంగా షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ కారణంగా వస్తాయి. దీని గురించి బ్యాంక్ ముందుగానే కస్టమర్‌లకు ూమీా లేదా ఈమెయిల్ ద్వారా తెలియజేస్తుంది. అందుకే మీ బ్యాంక్ సందేశాలను గమనించడం ముఖ్యం. ఈ సేవలు జనవరి 11వ తేదీన తెల్లవారు జామున 12.00 గంటల నుంచి ఉదయం 2 గంటల (అర్థరాత్రి) వరకు మొత్తం 2 గంటల పాటు బ్యాంకు సేవలు అందుబాటులో ఉండవని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తెలిపింది. ఈ సమయంలో బ్యాంక్ యాప్‌కు సంబంధించిన సేవలు అందుబాటులో ఉండవని తెలిపింది. ఈ సమయంలో వాట్సాప్ ద్వారా నెట్‌బ్యాంకింగ్ సేవలు, చాట్‌బ్యాంకింగ్‌ను ఉపయోగించుకోవచ్చు. బ్యాంకు సిస్టమ్స్ నిర్వహణలో భాగంగా ఈ రెండు గంటల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం ఏర్పడనుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మెయింటెనెన్స్? పనులతో తమ బ్యాంక్? సేవల్లో ఏర్పడుతున్న అంతరాయాన్ని అర్థం చేసుకోవాలని, దీనిని వినియోగదారులు సహకరించాలని కోరింది. వ్యవస్థ పనితీరును మెరుగుపరచడం, విశ్వసనీయతను మెరుగుపరచడం, సున్నితమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా మెయింటెనెన్స్? చేపడుతున్నట్లు బ్యాంక్? తెలిపింది.

# 1 లక్షను రూ.64 లక్షలు చేసిన స్టాక్.. నాలుగేళ్లలోనే జాక్‌పాట్ కొట్టేసిన ఇన్వెస్టర్లు!



మల్టీబ్యాగర్ స్టాక్స్ పెట్టుబడిదారులకు మంచి రాబడి ఇస్తాయి. అయితే స్టాక్ మార్కెట్లో మంచి స్థానంలో ఉన్న కంపెనీ తక్కువ సమయంలోనే పెట్టుబడిదారులకు పెద్ద మొత్తంలో రాబడిని అందిస్తాయి. ఈ కంపెనీలో లక్ష రూపాయలు ఉన్న స్టాక్ నాలుగేళ్లలో ఏకంగా 64 లక్షలను చేసింది.. స్టాక్ మార్కెట్లో మంచి స్థానంలో ఉన్న కంపెనీ తక్కువ సమయంలోనే పెట్టుబడిదారులకు గణనీయమైన రాబడిని అందించగలదు. నెట్‌వర్క్ పీపుల్ సర్వీసెస్ టెక్నాలజీస్ విషయంలో కూడా ఇదే జరిగింది. కేవలం నాలుగు సంవత్సరాలలో ఈ కంపెనీ పొజిషనల్ ఇన్వెస్టర్ల సంపదను రూ.1 లక్ష నుండి రూ.64 లక్షలకు పెంచింది. కంపెనీ స్టాక్ జనవరి 2022లో ర్యాలీని ప్రారంభించి ఆగస్టు 2024 వరకు కొనసాగింది. దీని ఫలితంగా ఈ కాలంలో దాని షేరు ధర 16,270 శాతం పెరిగింది. నెట్‌వర్క్ పీపుల్ సర్వీసెస్ టెక్నాలజీ స్టాక్ రికార్డు స్థాయిలో రూ.3,577కి చేరుకుంది. డిసెంబర్ 2022 కంపెనీ స్టాక్‌కు ముఖ్యమైన నెల. ధరలు 90.40 శాతం పెరిగాయి. దీని తర్వాత జూలై 2024లో 65.30 పెరిగాయి.

## బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో చారిత్రాత్మక పురోగతి..

### మొట్టమొదటి పర్వత సొరంగం పూర్తి..!



అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలో మరో ప్రధాన మైలురాయిని సాధించింది. పాలెర్ జిల్లాలో మహారాష్ట్రలోని మొట్టమొదటి పర్వత సొరంగం విజయవంతంగా ఛేదించడం జరిగింది. రాష్ట్రంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఇది రెండవ సొరంగంలో పురోగతి. ఇది హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుకు ఒక పెద్ద విజయాన్ని సూచిస్తుంది. అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలో మరో ప్రధాన మైలురాయిని సాధించింది. పాలెర్ జిల్లాలో మహారాష్ట్రలోని మొట్టమొదటి పర్వత సొరంగం విజయవంతంగా ఛేదించడం జరిగింది. రాష్ట్రంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఇది రెండవ సొరంగంలో పురోగతి. ఇది హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుకు ఒక పెద్ద విజయాన్ని సూచిస్తుంది. దాదాపు 1.5 కిలోమీటర్ల పొడవైన ఈ పర్వత సొరంగం విరార్, బోయిసర్ బుల్లెట్ రైలు స్టేషన్ల మధ్య ఉంది. ఇది పాలెర్ జిల్లాలోని అతి పొడవైన సొరంగాలలో ఒకటి. గతంలో, దేశంలోని మొట్టమొదటి భూగర్భ హై-స్పీడ్ రైలు సొరంగం. దాదాపు 5 కిలోమీటర్ల పొడవు, సెప్టెంబర్ 2025లో థానే బికెసి మధ్య పూర్తయింది. ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం కారణంగా బుల్లెట్ రైలు 2.5 సంవత్సరాలు ఆలస్యమైందని అశ్విని వైష?వ్ పేర్కొన్నారు. నిర్మాణంలో 90,000 నుండి 100,000 మంది వరకు ఉపాధి పొందుతున్నారు. బుల్లెట్ రైలు పనిచేస్తున్నప్పుడు, ఇది మరింత ఎక్కువ ఉపాధిని సృష్టిస్తుంది. రోడ్లతో పోలిస్తే, ఇది కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను 95% తగ్గిస్తుంది. మొత్తం 508 కిలోమీటర్ల కారిడార్‌లో శబ్ద అవరోధాలను ఏర్పాటు చేస్తారు. ఈ ట్రాక్ 350 కిలోమీటర్ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌కు కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిలో ఇది ఒక ప్రధాన మైలురాయి.

**హై-స్పీడ్ రైలు కారిడార్ మొత్తం పొడవు ఎంత?**

ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్ మొత్తం పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 27.4 కిలోమీటర్లు సొరంగాలుగా నిర్మిస్తున్నారు. వీటిలో 21 కిలోమీటర్లు భూగర్భ సొరంగాలు, 6.4 కిలోమీటర్లు భూమి పైన ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా మొత్తం ఎనిమిది పర్వత సొరంగాలను నిర్మిస్తున్నారు. ఈ పర్వత సొరంగాలలో ఏడు మహారాష్ట్రలో ఉన్నాయి, మొత్తం 6 కిలోమీటర్ల పొడవు, గుజరాత్‌లోని ఒక పర్వత సొరంగం 350 మీటర్ల పొడవు ఉంది.

**మహారాష్ట్రలో పర్వత సొరంగాల పురోగతి:**

1 (820 మీటర్లు): 15% పని పూర్తయింది
2 (228 మీ): ప్రాథమిక పనులు జరుగుతున్నాయి.
3 (1,403 మీటర్లు): 35.5 శాతం పూర్తయింది
4 (1,260 మీటర్లు): 31% పనులు పూర్తయ్యాయి
5 (1,480 మీటర్లు): 55% పూర్తయింది, జనవరి 2, 2026న పురోగతి
6 (454 మీటర్లు): 35% పని పూర్తయింది
7 (417 మీటర్లు): 28% పూర్తయింది

**5 సొరంగం పని ఎన్ని నెలల్లో పూర్తవుతుంది?**

5 సొరంగం రెండు చివర్ల నుండి తవ్వడం జరిగింది. దాదాపు 18 నెలల్లో పూర్తయింది. సొరంగం నిర్మాణంలో ఆధునిక డ్రిల్, బ్లాస్ట్ టెక్నాలజీని ఉపయోగించారు. తవ్వకం సమయంలో నేల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కల్పించింది. అవసరమైన విధంగా షాట్‌క్రీట్, రాక్ బోల్ట్‌లు, లాటిస్ గిర్డర్‌లు వంటి భద్రతా మద్దతులను ఏర్పాటు చేశారు. సొరంగం నిర్మాణ సమయంలో వెంటిలేషన్, అగ్ని భద్రత, సురక్షితమైన కదలికతో సహా అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించబడ్డాయి. బ్రేక్‌త్రూ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన "భారత్ మాతా కీ జై" నినాదాలు చేశారు. మహారాష్ట్రలో గత థాకరే ప్రభుత్వ హయాంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై అడ్డంకులు ఏర్పడ్డాయని, దీనివల్ల ఆలస్యమైందని, కానీ ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయని రైల్వే మంత్రి పేర్కొన్నారు.

## భయపెట్టేస్తోన్న గోల్డ్, సిల్వర్ ధరలు.. గోల్డ్ ప్రియులకు ఇక ద..ద..దరువు..దరువే.!




గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు గమనిస్తున్నారా? ఒక్కోరోజు ధరలు అమాంతం పెరుగుతున్నాయ్. ఒక్కోరోజు అనూహ్యంగా ఢమాల్‌మంటున్నాయి. ఈ కన్ఫ్యూజన్‌లో లక్షో, పదిలక్షలో పెట్టి బంగారమో, వెండో కొన్నాక వాటి రేటు పడిపోతే గుండెల్లో ఎక్కడో చివుక్కుమంటుంది. మరి ఇంతకీ తాజాగా గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయంటే.? ఒకరోజు ఎగుడు.. ఒకరోజు దిగుడు.. పబ్లిక్ బ్రెయిన్‌తో గోల్డ్, సిల్వర్ రేట్స్ గేమ్స్ ఆడుతున్నాయి. అమాంతం ఎందుకు స్పీడ్ అందుకుంటున్నాయ్? అంతలోనే ఎందుకు బ్రేక్ పడుతున్నాయ్? పదిరోజుల్లోనే ఫజిల్‌గా మారిన లోహాల ధరలు కొత్త సంవత్సరంలో ఎలా ఉండబోతున్నాయి. అలాగే ఇవాళ బులియన్ మార్కెట్‌లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయి. ఇప్పుడు చూసేద్దాం. సాధారణంగా అంతర్జాతీయ పరిణామాలు సరిగ్గా ఉండి ఉంటే.. ఈ మెటల్స్ ధరల్లో మార్పులు పెద్దగా ఉండేవి కాదు. కానీ అమెరికాలో ఆర్థిక పరిణామాలు, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు ఈ మెటల్స్ ధరల పెరుగుదలకు ఊతం అందిస్తున్నాయి. రెండు రోజుల క్రితం ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించంతోపాటు లాంగ్ పొజిషన్ల నుంచి వెనక్కి తగ్గడంతో ఈ గోల్డ్, సిల్వర్ ధరలు యూటర్న్ తీసుకున్నాయి. అయితే ఇప్పుడు మరోసారి ధరలు ఆకాశాన్ని చూస్తున్నాయ్. తాజాగా ఒక్క రోజులోనే భారీగా పెరిగాయి. శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1140 మేరకు పెరగగా.. కిలో వెండి ధర రూ. 4 వేలు పెరిగింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి, బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.? హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,36,200 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం రూ. 1,24,850గా కొనసాగుతోంది. బెంగళూరు, ముంబై, కోల్‌కతాలోనూ ఇదే ధరలు ఉన్నాయి. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1,37,240గా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,25,800గా ఉంది. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,36,350గా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,25,000గా కొనసాగుతోంది. ఇక సిల్వర్ ధరల విషయానికొస్తే.. ఇప్పటికే కేజీపై రూ. 4 వేలు పెరిగిన ధర.. రూ. 3 లక్షల దగ్గరకు క్రమంగా చేరుతోంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 2.60 లక్షలు కాగా.. చెన్నైలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, పూణేలో కిలో వెండి ధర రూ. 2.42 లక్షలుగా ఉంది. మరోవైపు 2026 చివరికి 10 గ్రాముల బంగారం ధర లక్షన్నరకు చేరుతుందని.. లక్షా 60వేలు కూడా దాటే చాన్స్ ఉందని గోల్డ్‌మన్ శాక్స్ సంస్థ చెప్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికా టారిఫ్‌లు, గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడుల పెరుగుదల లాంటి కారణాలతో బంగారం ధరలు పెరగనున్నాయి. వాస్తవానికి.. గోల్డ్ రేట్ ఈ ఏడాది 70శాతం పైగానే పెరిగింది. ఈ రేంజ్‌లో 1979లో 120 శాతం పెరిగినట్లు రికార్డులు చెప్తున్నాయి. 2024 డిసెంబర్ 31న పది గ్రాముల బంగారం 78వేల 950రూపాయలు ఉంటే 2025 ఏప్రిల్ 22న లక్ష రూపాయలు దాటి రికార్డ్‌లు సృష్టించింది.

## రూ.18 సిగరెట్ ఇకపై రూ.72.. ఫిబ్రవరి నుంచి కొత్త ధరలు..

# తాగాలంటే పది సార్లు ఆలోచించాల్సిందే బాసూ



ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సిగరెట్ తాగాలంటే ఇక ఒకసారి ఆలోచించాల్సిందే. సిగరెట్ల ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు, జీఎస్టీ రేట్లు పెంచడమే దీనికి కారణం. వీటిని ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. సిగరెట్లు, బీడీలు తాగే అలవాటు మీకు ఉందా..? అయితే వాటికి మీరు ఖర్చు పెట్టే బడ్జెట్ భారీగా పెరగనుంది. ఎందుకంటే త్వరలో సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెంచడం, దీనికి సంబంధించి ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో ఎక్సైజ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడంతో వాటి ధరలు అమాంతం పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నంచి కొత్త జీఎస్టీ రేట్లను కేంద్రం అమలు చేయనున్నట్లు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. దీంతో ఫిబ్రవరి నుంచి ధరలు ఆకాశాన్నంటనున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక పెద్ద మొత్తంలో వదిలించుకోవాల్సిందే.

**ఎక్సైజ్ సుంకం భారీగా పెంపు**

పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం 25 శాతం నుంచి 100 శాతానికి పెరగనుంది. సిగరెట్లపై వెయ్యి కర్రలకు రూ.200 నుంచి రూ.735 వరకు ఎక్సైజ్ సుంకం పెరగనుంది. సిగరెట్ రకం, పొడవును బట్టి ఈ ధర రూ.2,700 నుంచి రూ.11 వేల వరకు ఉంటుంది. దీని వల్ల సిగరెట్లు, సిగార్లు, గుట్కా, నమిలే పొగాకు లాంటి ధరలన్నీ ఊహించనంతగా పెరగనున్నాయి. ఇక నమిలే పొగాకుపై పన్నులు 25 శాతం నుంచి 100 శాతం వరకు, గుట్కా, పొగాకుపై 25 శాతం నుంచి 40 శాతం వరకు, ధూమపానం కోసం ఉపయోగించే పైపులు, పొగాకు మిశ్రమాలపై 60 శాతం నుంచి 300 శాతం వరకు పన్ను రేట్లు పెరగనున్నాయి.

**సిగరెట్ ధర ఎంత పెరుగుతుందంటే..?**

జీఎస్టీ, ఎక్సైజ్ సుంకం రేట్లు పెంచడం వల్ల ప్రస్తుతం రూ.18గా ఉన్న సిగరెట్ ధర ఏకంగా రూ.72కు పెరుగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక ఆలోచించాల్సిందే. ఇప్పటివరకు ఒక్కో సిగరెట్ ధర రూ.20లోపే ఉంటుండటంతో తక్కువ ధరే కదా అని చాలామంది తాగుతున్నారు. కొత్తగా దీనిని చాలామంది అలవాటు చేసుకుంటున్నారు. ఇప్పుడు భారీగా రేట్లు పెరగనుండటంతో సిగరెట్ తాగాలంటే భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో చాలామంది అలవాటు మానుకునే పరిస్థితి కూడా ఏర్పడే అవకాశముంది. ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ రేట్లు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుండటంతో కంపెనీలన్నీ సిగరెట్ల ధరలను పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి మారిన సిగరెట్ల ధరలను మనం చూడవచ్చు.

## రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలో డబ్బులు పడేది అప్పుడే.. ఒక్కొక్కరికి..




పీఎం కిసాన్ 22వ విడత నిధుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ స్కీమ్ 22వ విడత నిధులు త్వరలో విడుదల కానున్నాయి. ఫిబ్రవరి 2026 నాటికి మీ ఖాతాల్లో రూ.2,000 జమ అయ్యే అవకాశం ఉంది. అయితే మీ %వ-ఫ్జ%, భూమి రికార్డుల అప్‌డేట్ పూర్తి కాకపోతే డబ్బులు రావు. పూర్తి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దేశంలోని కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక ఆసరాగా నిలుస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం తదుపరి విడతకు రంగం సిద్ధమవుతోంది. 2026 కొత్త సంవత్సరం ప్రారంభమైన వేళ, రైతులందరూ ఇప్పుడు 22వ విడత నిధుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ప్రకటించనప్పటికీ, గత రికార్డులను పరిశీలిస్తే ప్రతి నాలుగు నెలలకు ఒక విడతను విడుదల చేస్తారు. దీని ప్రకారం.. 2026 ఫిబ్రవరి నెలలో 22వ విడత నగదు రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం విజయవంతంగా 21 వాయిదాలను పంపిణీ చేసింది.

**పథకం నేపథ్యం ప్రయోజనాలు**

2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. దాదాపు 9 కోట్ల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది. విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు ఖర్చుల కోసం రైతులకు సాయం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం

**మీ ఖాతాలో డబ్బులు జమ కావాలంటే ఇవి పాటించండి**

చాలా సందరాల్లో చిన్న చిన్న పొరపాట్ల వల్ల రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావు. 22వ విడత ఎటువంటి ఆటంకం లేకుండా అందాలంటే రైతులు ఈ క్రింది పనులు పూర్తి చేయాలి పూర్తి చేయడం: మీ %ూవీ% కిసాన్ ఖాతాకు %వ-ఫ్జ% తప్పనిసరిగా పూర్తి చేయాలి. ఇది ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని సీఎస్సీ కేంద్రాల్లో చేయవచ్చు.

**ఆధార్ సీడింగ్:** మీ బ్యాంక్ ఖాతాకు ఆధార్ కార్డ్ లింక్ అయి ఉండాలి.

**భూమి రికార్డుల ధృవీకరణ :** మీ భూమి వివరాలు పోర్టల్‌లో అప్‌డేట్ అయి ఉండాలి.

**వివరాల తనిఖీ:** PM కిసాన్ అధికారిక పోర్టల్‌లో మీ పేరు, బ్యాంక్ ఖాతా నంబర్, ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోండి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పారదర్శకంగా సాగుతున్న ఈ పథకం గురించి ఏవైనా సందేహాలుంటే అధికారిక వెబ్‌సైట్ ``pmkisan.gov.in`` ను సందర్శించవచ్చు. పెరుగుతున్న సాగు ఖర్చుల దృష్ట్యా, కేంద్రం అందించే ఈ రూ.2,000 సాయం రైతులకు గొప్ప ఊరటనిస్తుంది. ఫిబ్రవరి నాటికి నిధులు విడుదలయ్యే సూచనలు కనిపిస్తుండటంతో రైతులు తమ %ఫ్జ%, ఇతర ఫార్మాలిటీలను ముందే పూర్తి చేసుకోవడం ఉత్తమం.

## అప్పట్లో 5 పైసలే.. లక్షను రూ. 6 కోట్లు చేసిన లచ్చిందేవి స్టాక్.. ఈ పెన్నీ స్టాక్ మీ దగ్గరుందా..




స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు అనేవి కచ్చితంగా రిస్క్‌తో కూడుకున్నవి. అయితే, ఆచితూచి అడుగులు వేసిన ఇన్వెస్టర్లకు మాత్రం కళ్లు చెదిరే లాభాలు అందుతుంటాయి. ఇందుకోసం ఎన్నో ప్రణాళికలు, నిపుణుల సలహాలు తీసుకోవాల్సి ఉంటుంది. తాజాగా ఓ పెన్నీ స్టాక్ మైండ్ బ్లోయింగ్ లాభాలతో పెట్టుబడుదారులకు షాకచ్చింది. స్టాక్ మార్కెట్‌లో అప్పుడప్పుడు కొన్ని మ్యాజిక్స్ జరుగుతుంటాయి. అప్పట్లో కేవలం 5 పైసలు మాత్రమే ఉన్న ఒక షేర్, కేవలం ఐదేళ్లలోనే ఇన్వెస్టర్ల తలరాతను మార్చేసింది. అదే ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్. ఒకప్పుడు చిల్లర నాణెం విలువ కూడా లేని ఈ స్టాక్, నేడు మల్టీబ్యాగర్‌గా మారి లక్షాధికారులను కోటీశ్వరులుగా మార్చేసింది. ఆ అద్భుత ప్రయాణం తాలూకు విశేషాలు చూస్తే కచ్చితంగా కళ్లు చెదరాల్సిందే.

**ముఖ్యమైన గణాంకాలు (The Mind-Boggling Stats):**

**ఒక చిన్న పెట్టుబడి ఐదేళ్లలో ఎలా పెరిగిందో ఈ గణాంకాలు చూస్తే ఆశ్చర్యం కలగక మానదు:**

5 ఏళ్ల క్రితం (2020-21) ఈ షేర్ ధర కేవలం రూ. 0.05 (5 పైసలు)గా ఉంది. అయితే, ఇందులో ఆనాడు ఓ వ్యక్తి రూ.1,00,000 (లక్ష) పెట్టుబడి పెట్టి వదిలిస్తే.. ప్రస్తుతం (2025-26) ఈ షేర్ ధర విలువ రూ. 30.00లుగా మారింది.అంటే సదరు వ్యక్తి పెట్టిన రూ. 1 లక్ష పెట్టుబడి ఏకంగా రూ. 6,00,00,000 (6 కోట్లు)గా మారేదన్నమాట.

**గంభీర్ సర్జికల్ స్ట్రైక్ తో ముగ్గురు స్టార్ ప్లేయర్లు ఔట్..?**

గమనిక: ఇది కేవలం షేర్ ధర పెరగడమే కాకుండా, మధ్యలో కంపెనీ ప్రకటించే స్టాక్ స్ప్లిట్స్ బోనస్ షేర్ల వల్ల కలిగే ప్రయోజనం కూడా ఉందని గమనించాలి.

**ఆసక్తికరమైన విషయాలు (Interesting Facts):**

అనూహ్య వృద్ధి: ఈ కంపెనీ షేర్ విలువ ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. రంగం మార్పు: ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ తొలుత ఒక రకమైన వ్యాపారంలో ఉన్నప్పటికీ, తర్వాత ఆహార శుద్ధి సేంద్రీయ ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించి తన వ్యాపారాన్ని విస్తరించింది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక ఫలితాలు కూడా మెరుగుపడటంతో ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగింది. మల్టీబ్యాగర్ ప్రయాణం: 2023-24 కాలంలో ఈ స్టాక్ వరుసగా అప్పర్ సర్క్యూట్లను తాకుతూ వార్తల్లో నిలిచింది.

**ఇన్వెస్టర్లు నేర్చుకోవాల్సిన పాఠాలు:**

1. ఓపికే పెట్టుబడి: 5 పైసల వద్ద ఉన్నప్పుడు కొన్న ఇన్వెస్టర్లు, మధ్యలో వచ్చే ఒడిదుడుకులకు భయపడకుండా ఐదేళ్ల పాటు హోల్డ్ చేయడం వల్లే ఈ స్థాయిలో లాభాలు పొందారు.

2. పెన్నీ స్టాక్ రిస్క్: ఇలాంటి లాభాలు చూసి అన్ని పెన్నీ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. 100 పెన్నీ స్టాక్స్‌లో ఒకటి మాత్రమే ఇలాంటి 'మల్టీబ్యాగర్' అవుతుంది, మిగిలినవి కనుమరుగయ్యే అవకాశం ఉంది.

3. ఫండమెంటల్స్ ముఖ్యం: కంపెనీ అప్పులు తీర్చుకుంటూ, లాభాల బాటలో పయనిస్తుంటేనే ఆ స్టాక్ ఎక్కువ కాలం రాణిస్తుంది.

ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ కథ స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక అద్భుతం. సరైన సమయంలో సరైన స్టాక్‌ను గుర్తించి, మొండిగా వేచి ఉంటే మార్కెట్ కల్పవృక్షంలా మారుతుందని ఈ షేర్ నిరూపించింది. అయితే, కొత్త ఇన్వెస్టర్లు ఇలాంటి స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం.

## రూ.24 వేల SIPతో రూ.6 కోట్లు సంపాదించాలంటే.. ఎంత టైమ్ పడుతుంది? ఎలా ఇన్వెస్ట్ చేయాలంటే?




దీర్ఘకాలికంగా సంపదను సృష్టించడానికి మ్యూచువల్ ఫండ్లలో SIPలు ఉత్తమ మార్గం. ద్రవ్యోల్బణ ప్రభావాన్ని అధిగమించడానికి స్టెప్-అప్ SIP లను ఉపయోగించడం ముఖ్యం. నెలవారీ చిన్న పెట్టుబడులు, క్రమశిక్షణతో కూడిన విధానం ద్వారా, మీ ఆర్థిక లక్ష్యాలను సాధించవచ్చు. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. దీర్ఘకాలంలో సంపదను నిర్మించడం అంటే కేవలం అధిక రాబడి ఇచ్చే వాటిలో పెట్టుబడి పెట్టడం మాత్రమే కాదు. క్రమశిక్షణ కలిగిన పెట్టుబడి అలవాట్లను అవలంబించడం. పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక లక్ష్యాల కోసం పెట్టుబడి పెట్టాలనుకునే వారికి మ్యూచువల్ ఫండ్లలో %ూఖ్గూ%లు (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు) ప్రాధాన్యతనిచ్చే పద్ధతిగా మారాయి. ఈక్విటీలతో కొద్ది మొత్తంలో బంగారాన్ని కలిపి, పెట్టుబడిని చాలా కాలం పాటు నిర్వహిస్తే, నెలవారీగా చేసే చిన్న పెట్టుబడి కూడా కాలక్రమేణా గణనీయమైన మూలధనాన్ని పెంచుతుంది. మీరు ప్రతి నెలా రూ.24,000 పెట్టుబడి పెడుతుంటే, ఈ మొత్తాన్ని ఆరు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో దాదాపు సమానంగా విభజించారు. పరాగ్ పారిఖ్ ఫ్లెక్సిక్యాప్, కోటక్ మల్టీక్యాప్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ రిటైర్మెంట్ ప్యూర్ ఈక్విటీ ఫండ్, ఇన్వెస్కో ఇండియా లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్, బంధన్ స్మాల్ క్యాప్. ప్రతి ఫండ్‌లోని %ూఖ్గూ% దాదాపు రూ.4,001లో ఇన్వెస్ట్ చేశారు. ఆప్టిమా మనీ మేనేజర్స్ %వీణ% పంకజ్ మఠ్‌పాల్ ప్రకారం 22 సంవత్సరాలు ఈక్విటీ పెట్టుబడికి అనువైనది. ఈ లెక్కన సగటు వార్షిక రాబడి 12 శాతం అని ఊహిస్తే, మీ ప్రస్తుత %ూఖ్గూ% రూ.24,000, 22 సంవత్సరాలలో సుమారు రూ.3 కోట్లు కావచ్చు. అయితే ద్రవ్యోల్బణం ఇంత సుదీర్ఘ కాలంలో డబ్బు వాస్తవ విలువను గణనీయంగా తగ్గిస్తుంది. ఇక్కడే స్టెప్-అప్ %ూఖ్గూ%ల ప్రాముఖ్యత వస్తుంది. ప్రతి సంవత్సరం %ూఖ్గూ% మొత్తాన్ని 10 శాతం పెంచితే, అదే పెట్టుబడి 22 సంవత్సరాలలో సుమారు రూ.6 కోట్లకు చేరుకుంటుంది. ఆదాయం సాధారణంగా కాలక్రమేణా పెరుగుతుంది, కాబట్టి %ూఖ్గూ%లను పెంచడం ఒక ముఖ్యమైన భాగం.

## అనుమానం భూతంగా మారి భార్య ప్రాణం తీసింది...

**కాన్పూర్‌లో యువతి దారుణ హత్య...**

**డబ్బుల లావాదేవీలే అనుమానానికి దారి...**



లక్నో/**ఆకాంక్ష జనవరి 17:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో అనుమానం భూతంగా మారి ఓ యువతి ప్రాణాలు తీసింది. భార్యపై అనుమానంతో భర్త ఆమెను గొంతు నొక్కి హత్య చేసిన ఘటన సంచలనం రేపింది. హత్య అనంతరం కొంత సేపు బయట తిరిగిన నిందితుడు చివరకు ఏడుస్తూ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని లొంగిపోయాడు. ఫతేపూర్ జిల్లా మోహన్‌పూర్ గ్రామానికి చెందిన 22 ఏళ్ల సచిన్, శ్వేత ఇద్దరూ పరస్పరం ప్రేమించుకున్నారు. కుటుంబ సభ్యుల వ్యతిరేకతను లెక్కచేయకుండా ఇంటి నుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం ఉపాధి కోసం గుజరాత్‌లోని సూరత్‌కు వెళ్లి కొంత కాలం అక్కడ నివసించారు. సచిన్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించాడు. నెల రోజుల క్రితం ఇద్దరూ ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌కు వచ్చి అద్దె ఇంట్లో నివాసం ఏర్పరుచుకున్నారు. ఇక్కడ సచిన్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో భార్య శ్వేత బ్యాంకు ఖాతాలో తరచూ డబ్బులు జమ అవుతున్నాయని సచిన్ గమనించాడు. దీనిపై ప్రశ్నించగా, తన అమ్మమ్మ పంపుతున్నట్లు శ్వేత సమాధానం ఇచ్చింది. అయితే సమీపంలో నివసించే కొందరు విద్యార్థులతో ఆమెకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సచిన్‌కు అనుమానం పెరిగింది.ఈ అనుమానాన్ని నిర్ధారించుకోవాలనే ఉద్దేశంతో జనవరి 16న సచిన్ ఓ ప్లాన్ వేశాడు. స్నేహితులతో పార్టీ ఉందని, ఇంటికి ఆలస్యంగా వస్తానని భార్యకు ఫోన్ చేసి చెప్పాడు.కానీ కొంతసేపటికే అనూహ్యంగా ఇంటికి చేరుకున్న సచిన్, పొరుగున నివసించే ఇద్దరు యువకులు తన భార్యతో కలిసి ఇంట్లో ఉండటం చూసి ఆగ్రహానికి గురయ్యాడు. వారితో గొడవకు దిగాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. గొడవ పడవద్దని హెచ్చరించి ముగ్గురినీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కౌన్సెలింగ్ అనంతరం వారిని విడిచిపెట్టారు.పోలీస్ స్టేషన్ నుంచి ఇంటికి చేరుకున్న తర్వాత సచిన్, శ్వేత మధ్య మళ్లీ వాగ్వాదం చెలరేగింది. ఆ యువకులతోనే ఉంటానని భార్య చెప్పడంతో సచిన్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడు. కోపావేశంలో శ్వేత గొంతు నొక్కి హత్య చేశాడు. అనంతరం కొంతసేపు బయట గడిపిన సచిన్, చివరకు ఏడుస్తూ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని భార్యను చంపినట్లు అంగీకరించాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శ్వేత మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం తరలించారు. సచిన్‌పై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## వృద్ధులు, మహిళలు, చిన్నారులకు దుప్పట్లు, బిస్కెట్ల పంపిణీ...



బాపట్ల, **ఆకాంక్ష జనవరి 17:** బాపట్ల మండలం, అడవిపల్లెపాలెం ప్రాంతంలోని ప్రసిద్ధ పోలేరమ్మ గుడి వద్ద సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని ప్రజాసేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, మహిళలకు నూతన దుప్పట్లు, చీరలు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారులకు బిస్కెట్లు అందజేస్తూ వారు సంతోషాన్ని పంచుకున్నారు.అదే విధంగా, వయసులో పెద్దవారైన వ్యక్తికి శాలువా కప్పి, గౌరవ పూర్వకంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రజని సేవా మనోభావాన్ని ప్రశంసిస్తూ, ఆశీస్సులు ఇచ్చారు.ప్రాంత వాసులు, సమాజంలో ఈ విధమైన సేవ కార్యక్రమాలు మరిన్ని జరిగితే సమాజానికి మంచిదని అభిప్రాయపడ్డారు.

## రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ రిజర్వేషన్ జాబితా

1వ డివిజన్.. జనరల్ మహిళా 2వ డివిజన్.. జనరల్ 3వ డివిజన్.. జనరల్ 4వ డివిజన్.. జనరల్ మహిళా 5వ డివిజన్.. జనరల్ 6వ డివిజన్.. ఎస్సి మహిళా 7వ డివిజన్.. జనరల్ మహిళా 8వ డివిజన్.. ఎస్సి మహిళా 9వ డివిజన్.. ఎస్సి జనరల్ 10వ డివిజన్.. బీసీ జనరల్ 11వ డివిజన్.. ఎస్సి మహిళా 12వ డివిజన్.. బీసీ జనరల్ 13వ డివిజన్.. బీసీ మహిళా 14వ డివిజన్.. ఎస్టీ 15వ డివిజన్.. జనరల్ మహిళా 16వ డివిజన్. జనరల్ మహిళా 17వ డివిజన్. జనరల్ మహిళా 18వ డివిజన్.. జనరల్ 19వ డివిజన్.. జనరల్ మహిళా 20వ డివిజన్.. జనరల్ 21వ డివిజన్.. జనరల్ మహిళా 22వ డివిజన్.. ఎస్సి మహిళా 23వ డివిజన్.. జనరల్ 24వ డివిజన్.. జనరల్ మహిళా 25వ డివిజన్ జనరల్ 26వ డివిజన్. జనరల్ మహిళా 27వ డివిజన్.. బీసీ మహిళా 28వ డివిజన్.. బీసీ జనరల్ 29వ డివిజన్..జనరల్ మహిళా 30వ డివిజన్.. బీసీ జనరల్ 31వ డివిజన్.. జనరల్ మహిళా 32వ డివిజన్.. జనరల్ మహిళా 33వ డివిజన్.. ఎస్సి జనరల్ 34వ డివిజన్.. జనరల్ మహిళా 35వ డివిజన్.. బీసీ మహిళా 36వ డివిజన్.. ఎస్సి మహిళా 37వ డివిజన్.. జనరల్ 38వ డివిజన్.. ఎస్సి జనరల్ 39వ డివిజన్.. బీసీ మహిళా 40వ డివిజన్.. బీసీ మహిళా 41వ డివిజన్.. ఎస్సి జనరల్ 42వ డివిజన్.. జనరల్ మహిళా 43వ డివిజన్.. ఎస్సి జనరల్ 44వ డివిజన్.. ఎస్సి జనరల్ 45వ డివిజన్.. జనరల్ 46వ డివిజన్.. ఎస్సి జనరల్ 47వ డివిజన్.. బీసీ జనరల్ 48వ డివిజన్.. ఎస్సి మహిళా 49వ డివిజన్.. జనరల్ 50వ డివిజన్.. జనరల్ 51వ డివిజన్.. బీసీ మహిళా 52వ డివిజన్.. జనరల్ 53వ డివిజన్..బీసీ జనరల్ 54వ డివిజన్.. జనరల్ 55వ డివిజన్.. జనరల్ మహిళా 56వ డివిజన్. బీసీ మహిళా 57వ డివిజన్.. జనరల్ 58వ డివిజన్.. బీసీ జనరల్ 59వ డివిజన్.. బీసీ జనరల్ 60వ డివిజన్. బీసీ మహిళా..

## మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!

ఈ ఏడాది వెండి అద్భుతమైన రాబడిని ఇచ్చి, పెట్టుబడిదారులను ఆకర్షించింది. వెండిలో పెట్టుబడి పెట్టేవారు దాని గత పనితీరును, భవిష్యత్ అవకాశాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. డిజిటల్ వెండి, సిల్వర్ ETFల ద్వారా ఎలా పెట్టుబడి పెట్టాలో తెలుసుకోండి. బంగారం, వెండి మన సంప్రదాయంలోనూ, పెట్టుబడికి మంచి మార్గాలుగానూ ఉన్నాయి.

**మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!**

మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయాలు తెలుసుకోవాలి. ఈ సంవత్సరం వెండి తన పెట్టుబడిదారులకు చాలా మంచి, ఆకర్షణీయమైన రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. మన దేశంలో ప్రజలు బంగారం, వెండి రెండింటినీ కొనడం శుభప్రదంగా భావిస్తారు, ప్రతి పండుగ లేదా పెళ్లి సమయంలో బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. అలాగే డబ్బును పెట్టుబడి పెట్టడానికి బంగారం, వెండిని మంచి మార్గంగా భావిస్తారు.ముఖ్యంగా వెండి గురించి మాట్లాడుకుంటే.. ఈ సంవత్సరం వెండి పెట్టుబడిదారులకు చాలా మంచి రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద ఎత్తున పెట్టుబడి పెడుతున్నారు. గత 9 నెలల్లో వెండి ఎలా అయితే అద్భుతమైన రాబడి ఇచ్చిందో.. అదే కంటిన్యూ అవుతుందా లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం.2011లో వెండి ధర కిలోకు రూ.50,000 ఉండేది. ఈ ధర రెట్టింపు కావడానికి దాదాపు 14 సంవత్సరాలు పట్టింది, అంటే మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్షకు చేరుకుంది. అలాంటి పరిస్థితిలో వెండి ధర మొదటిసారి రెట్టింపు కావడానికి 14 సంవత్సరాలు పట్టింది. మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్ష ఉండేది. డిసెంబర్ 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.2 లక్షలు పెరిగింది, అంటే వెండి ధర దాదాపు 9 నెలల్లో రెట్టింపు అయింది. మీరు 9 నెలల క్రితం వెండిలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, మీ డబ్బు ఈరోజు రూ.2 లక్షలు అయ్యేది.మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు డిజిటల్ వెండి, వెండి %జుఖీ%ల ద్వారా వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. సిల్వర్ %జుఖీ% అనేది స్వచ్ఛమైన వెండిలో అంటే 99.9 శాతం స్వచ్ఛత లేదా వెండి సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన మ్యూచువల్ ఫండ్. అటువంటి పరిస్థితిలో, మీరు ఇక్కడ వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. అదే సమయంలో డిజిటల్ వెండిలో, మీరు డిజిటల్‌గా వెండిని కొనుగోలు చేసి, మీ అవసరాలకు అనుగుణంగా అమ్మవచ్చు. మీరు ఫిన్‌టెక్ యాప్‌ని ఉపయోగించి డిజిటల్ వెండిని సులభంగా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు

# రూ.40 లక్షలు చెల్లిస్తే మాత్రమే సీరియల్ కేటాయిస్తా....

**హానికరంగా మారిన అసోసియేషన్ అధ్యక్షుడి ప్రవర్తన...**

**స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవ**

**చూపి న్యాయం చేయాలని డిమాండ్...**

**అధ్యక్షుడి తీరుపై రామగుండం**

**లారీ యజమానులు ఆందోళన...**






గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 17:** రామగుండం ఏరియా లైన్‌లోని లారీ యజమానులు అసోసియేషన్ అధ్యక్షుడు తమకు లారీ సీరియల్ కేటాయించడంలో ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపిన వారు కడారి సంతోష్ రావు, కంది శ్రీధర్ యజమానులు తెలిపారు. సంఘం అధ్యక్షుడు లారీ సీరియల్ కేటాయించకుండా మానసికంగా వేదింపులు కలిగిస్తున్నారు. ఈ కారణంగా మా వ్యాపారం సరిగ్గా సాగడం కష్టమవుతుందన్నారు.సంఘం ఎన్నికలు నిర్వహించక రెండు సంవత్సరాలు దాటిన నేపథ్యంలో, 400 మంది సభ్యులలో 253 మంది సంతకాలతో ఎన్నికలు జరపాలని వారు డిమాండ్ చేశారు. అయితే, అధ్యక్షుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడి, ఈ డిమాండ్ చేసిన యజమానులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు.యజమానులు తెలిపారు, నాలుగు సంవత్సరాల క్రితం వద్ద కొనుగోలు సమయంలో తమకు లారీ కేటాయించినప్పటికీ, ఆ సమయంలో రేట్ల పెంపుపై డిమాండ్ చేసినారని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచి, నేడు రూ.40 లక్షలు చెల్లిస్తే మాత్రమే లారీలలో సీరియల్ కేటాయిస్తామని సూచిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసోసియేషన్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసే సమయంలో, యజమానులు ఆందోళనగా, "మాతో ఎవరైనా మాట్లాడితే లారీలను నిలిపివేయమని పోస్టర్లు కూడా జారీ చేశారు. ఇది మానసికంగా మాకు తీవ్ర భారం కలిగిస్తోందని అన్నారు.తాము ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారం చూపి న్యాయం చేయాలని కోరారు.ఈ సంఘటన రామగుండం వ్యాపార వర్గాలలో ఆందోళన కలిగిస్తోంది. యజమానులు, అసోసియేషన్ అధ్యక్షుడి ప్రవర్తన వ్యాపారానికి మరియు సభ్యుల హక్కులకు వ్యతిరేకంగా ఉందని చెబుతున్నారు.లారీ యజమానులు, అసోసియేషన్ సభ్యులందరూ సమావేశం జరిపి, ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన సంతకాలను సేకరించారని తెలిపారు. "ఎన్నికలు వేగంగా నిర్వహించాలి, లేకపోతే మా వ్యాపారం ప్రభావితమవుతుంది. అధ్యక్షుడు కక్ష సాధింపునకు పాల్పడడం వల్ల మాకు ఆందోళన కలిగిందని వారు పేర్కొన్నారు. తమ ఆవేదన ప్రకారం, ఇప్పటికే కొన్ని యజమానులు తమ లారీలను నిలిపివేయడానికి బలవంతంగా భావిస్తున్నారు. వ్యాపార కార్యకలాపాలు నిలిచిపోవడం, ఆర్థిక నష్టాలను మిగిల్చడం క్షేత్రస్థాయిలో సమస్యగా మారుతున్నదని రామగుండం వ్యాపార వర్గాలు, ప్రభుత్వం, మరియు స్థానిక అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్ళాలని యజమానులు పిలుపునిచ్చారు. సంఘంలో సభ్యుల సంఖ్య పెరగడం, వ్యాపార దృష్ట్యా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు మరింత పెరుగుతాయని వారు గుర్తు చేశారు.కడారి సంతోష్ రావు, కంది శ్రీధర్ మాట్లాడుతూ, "సంఘం అధ్యక్షుడి ప్రవర్తన వలన మాకు మానసిక ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు కలిగాయి. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం," అని అన్నారు.లారీ యజమానులు, "మా లారీలు మాకు జీవనాధారం. అసోసియేషన్ అధ్యక్షుడి కక్ష సాధింపునకు పాల్పడడం మాకు సహించలేము. మాకు న్యాయం కావాలి" అని స్పష్టం చేశారు.స్థానిక వాణిజ్య వర్గాలు ఈ అంశంపై మద్దతు ప్రకటించి, సమస్యను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.యజమానులు, ఎన్నికలు నిర్వహించి సంఘానికి గౌరవాన్ని తిరిగి తీసుకురావాలని, అసోసియేషన్‌లో సమర్థవంతమైన నాయకత్వం కోసం పునరవలోకనం అవసరమని పేర్కొన్నారు.

## షాకింగ్ న్యూస్.. ఒకేసారి రూ.2 వేలకుపైగా పెరిగిన బంగారం ధర.. ఇక కొనడం కష్టమే








బంగారం, వెండి ధరలు మంగళవారం భారీగా పెరిగాయి. తులం బంగారం లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. ఇక వెండి ధర రికార్డు స్థాయిలో పెరుగుతోంది. సోమవారం నుంచి బంగారం ధరలకు బ్రేకులు పడటం లేదు. భారీ స్థాయిలో పెరుగుతూ షాక్ ఇస్తున్నాయి.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

హైదరాబాద్‌లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రూ.1,38,550గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,36,150గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2400 పెరిగింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000గా వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,24,800గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2200 పెరిగింది.విజయవాడలో 24 క్యారెట్ల తులం బంగారం రూ.1,38,550గా ఉంది. సోమవారం రూ.1,36,150 వద్ద ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.2,400 పెరిగింది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000 వద్ద కొనసాగుతోంది. ఇక విశాఖపట్నంలో కూడా ఈ ధరలే కొనసాగుతున్నాయి.

## డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు..




2025వ సంవత్సరం ముగుస్తుండటంతో అందరీ నోట ఒకేమాట. కొత్త ఏడాదిని ఎలా సెలబ్రేట్ చేసుకోవాలి? అనే మాటలే వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వాలు విధించిన డెడ్ లైన్ ప్రకారం మీరు కొన్ని పనులు చేయకపోతే కొత్త ఏడాదిలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అదేంటో ఇప్పుడు చూద్దాం.

**డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు.. ఒకసారి చెక్ చేస్కోండి**

ఇండియాలో ఏ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలన్నా పాన్ కార్డు అనేది అవసరం. ఇది లేకుండా మనం ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయలేము. అంతేకాకుండా అలాంటి సేవలు కూడా పొందలేము. దేశంలో ఆర్థిక వ్యవహారాలకు పాన్ కార్డు అనేది తప్పనిసరి. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి జీతం అందుకునే వరకు ఇలా పాన్ కార్డు అనేది ప్రతీదానికి ఉపయోగపడుతుంది. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరికీ పాన్ కార్డు అవసరమే. ఆర్థిక విషయాలకే కూడా ఇది ప్రభుత్వ పథకాలు, ఇతర సేవలు పొందేందుకు ఓ గుర్తింపు పత్రంగా కూడా ఉపయోగపడుతుంది.పాన్ కార్డులను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందుకోసం డిసెంబర్ 31 వరకు డెడ్ లైన్ విధించింది. ఆలోపు ఆధార్‌తో పాన్‌ను లింక్ చేసుకోనివారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇందుకు కేంద్రం అనేకసార్లు గడువు పొడిగించింది. ఈ సారి డెడ్ లైన్ పొడిగించే అవకాశం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. అప్పటికీ చేసుకోవారిపై కఠిన చర్యలకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్స్ రెడీ అవుతోంది. పాన్ కార్డును రద్దు చేయడం లేదా ఇనాక్టివ్ చేయడం లాంటివి చేయనుందని తెలుస్తోంది.

**బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు**

ఒకవేళ మీరు ఆధార్‌తో లింక్ చేయకపోతే పాన్ కార్డు రద్దవుతుంది. దీని వల్ల మీరు బ్యాంకింగ్ సేవలు ఉపయోగించుకోలేరు. కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలన్నా మీకు కుదరదు. డెబిట్, క్రెడిట్ కార్డులు, డీ మ్యాట్ అకౌంట్, లోన్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందలేరు,. అలాగే మీరు ఏదైనా కంపెనీలో ఉద్యోగం చేస్తుంటే జీతం పొందటంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. ఇదే కాకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ దాఖలు చేయలేరు. ఒకవేళ ముందే మీరు ఐటీఆర్ దాఖలు చేసి ఉన్నా.. ఇప్పుడు ఆ డబ్బులు పొందలేరు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లు చేయలేరు. ఇక స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టలేరు. అలాగే విదేశీ పర్యటన సమయంలో హోటళ్లు, రెస్టారెంట్లలో బిల్లు చెల్లింపులు చేయలేరు. మీ పాన్ కార్డు రద్దయితే ఒకరకంగా మీరు ఆర్థికంగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించలేరు.

## బంగారం ధర రూ.3 లక్షల మార్కును దాటుతుందా? అమెరికన్ ఆర్థికవేత్త షాకింగ్ కామెంట్స్!




అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్..అమెరికన్ ఆర్థికవేత్త, అనుభవజ్ఞుడైన మార్కెట్ వ్యూహకర్త ఎడ్ యార్దేని బంగారం ధరల గురించి పెద్ద ప్రకటన చేశారు. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధరలు గణనీయంగా పెరుగుతాయని యార్దేని అంచనా వేశారు. సీఎన్‌బీసీ టీవీ నివేదిక ప్రకారం.. 2029 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఔన్సుకు 10,000కి చేరుకోవచ్చని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని అన్నారు. అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్ 22న బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అదే 23న భారీగా పెరిగింది. ఈ పెరుగుదలకు కారణం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీ రేటును తగ్గిస్తుందనే అంచనా. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తారు. డాలర్ బలహీనపడటం కూడా బంగారం ధరలు పెరగడానికి ఒక కారణమని భావిస్తారు. 2025లో బంగారం ధరలు 67 శాతం పెరిగాయి.

**బంగారం రూ.3 లక్షలకు చేరుతుందా?**

అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు %వి%4410. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 10,000కి చేరుకుంటే, బంగారం ధర 127 శాతం పెరగవచ్చు. అంటే బంగారం ధర రెండున్నర రెట్లు పెరగవచ్చు. భారత మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే, %వీజఅ%లో బంగారం రేటు రూ. 135890. 2029 నాటికి ఇది 127 శాతం పెరిగితే, రేటు రూ. 3.08 లక్షలు అవుతుంది. యార్దేని ప్రకారం.. బంగారంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఎందుకంటే బంగారం ధరలు పెరిగినప్పుడల్లా బంగారం పెట్టుబడిదారులకు ఆశించిన దానికంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. యార్దేనికి స్టాక్ మార్కెట్‌కు కూడా సానుకూల అంచనా ఉంది. ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ 7700కి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు.

**ఈరోజు బంగారం ధరలు:**

బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం వెండిపై ఏకంగా రూ. 4000 పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,23,000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం ధర రూ.2400 పెరిగి తులం ధర రూ.1,38,550 వద్దకు చేరుకుంది.

# ఘనంగా బిజెపి విజయ్ సంకల్ప సమ్మేళనం...

### పార్టీ శ్రేణులకు పార్టీ రథసారధి

### ఎన్.రాంచందర్ రావు దిశానిర్దేశం...




హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 17:** హైదరాబాద్‌లోని సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్‌లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఓ మున్సిపాలిటీ ఎన్నికల విజయ్ సంకల్ప సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు, బిజెపి శాసనసభా పక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి , బిజెపి శాసనమండలి పక్ష నేత ఏవీఎన్ రెడ్డి , ఎంపీలు ఈటల రాజేందర్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి , నగేష్ , శాసనసభ్యులు పాయల్ శంకర్ , వెంకటరమణా రెడ్డి , రామారావు పాటిల్ , సూర్యనారాయణ గుప్తా , ఎమ్మెల్సీలు అంజిరెడ్డి , మల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ అభయ్ పాటిల్ గారు, బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతమ్ రావు , వేముల అశోక్ , శ్రీ తూళ్ల వీరేందర్ గౌడ్ , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ , మాధవి , సీనియర్ నాయకులు గరికపాటి మోహన్ రావు , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, బిజెపి మోర్చా నాయకులు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులకు పార్టీ రథసారధి ఎన్.రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది.తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి.రానున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు 52 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో ఒక వంతు హైదరాబాద్‌లో, మరొక వంతు గ్రామీణ ప్రాంతాల్లో, మూడో వంతు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో నివసిస్తున్నారు.మన భవిష్యత్తు బాగుండాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి. పట్టణాలు అభివృద్ధి చెందాలంటే, పేదలకు ఇండ్లు రావాలంటే, ఆరోగ్య భద్రత కావాలంటే- అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చే పథకాల ద్వారానే సాధ్యం. వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోంది.ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణలో ఎందుకు అమలు చేయడం లేదు? ఫసల్ బీమా యోజనను ఎందుకు అమలు చేయడం లేదు? కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ఇటీవల కేరళలోని త్రివేండ్రం రాజధానిలో కమ్యూనిస్టు అడ్డాలో కాషాయ జెండాను ఎగురవేశాం. వందలాది బిజెపి కార్యకర్తల త్యాగాల ఫలితంగా అక్కడ కాషాయ జెండా ఎగిరింది.అదేవిధంగా మహారాష్ట్ర మునిసిపల్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించింది. 29 మున్సిపల్ కార్పొరేషన్లలో 25 కార్పొరేషన్లను బిజెపి కైవసం చేసుకుంది. అలాగే తెలంగాణలోనూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు ఆదరణ చూపాలని కోరుతున్నాను.మేము సేవ కోసమే వచ్చాం. ప్రజల పక్షాన నిలుస్తాం. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతాం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడతాం. అందుకే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కోరుతున్నానన్నారు.

## శాంతియుత ర్యాలీపై కాంగ్రెస్ సర్కార్ ఉక్కుపాదం...

### ప్రభుత్వం పై మండిపడ్డ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు..



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 17:** సికింద్రాబాద్ అస్తిత్వం కాపాడుకునేందుకు చేపట్టిన శాంతియుత ర్యాలీపై కాంగ్రెస్ సర్కార్ ఉక్కుపాదం మోపడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యమే మా ఏడో గ్యారంటీ అని చెప్పిన రేంత్ రెడ్డి .. నేడు ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణచివేస్తూ నిరంకుశత్వమే మా పాలసీ అని నిరూపిస్తున్నారని విమర్శించారు.సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధన కోసం మా పార్టీ సీనియర్ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శాంతియుత ర్యాలీని అడ్డుకోవడం, కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని పోలీస్ రాజ్యంగా మార్చడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. గాంధేయ మార్గంలో శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని అడ్డుకోవద్దని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.. మీ నిర్బంధాలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. చారిత్రక సికింద్రాబాద్ అస్తిత్వం కోసం మా పోరాటం ఆగదని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యమే మా ఏడవ గ్యారంటీ అని చెప్పిన రేవంత్ రెడ్డి నేడు ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అణచివేస్తూ నిరంకుశత్వమే మా పాలసీ అని నిరూపిస్తున్నారు.

## రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు ,

## మున్సిపల్ చైర్‌పర్సన్ల కు రిజర్వేషన్లు ఖరారు

### 50 శాతం కార్పొరేషన్లను మహిళలకు రిజర్వేషన్





హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 17:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు , మున్సిపల్ చైర్‌పర్సన్ల కు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ మేరకు మునిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి శనివారం ఖరాయిన రిజర్వేషన్ల జాబితాను విడుదల చేశారు. వీటిలో 50 శాతం కార్పొరేషన్లను మహిళలకు రిజర్వేషన్ చేసినట్లు వెల్లడించారు.మొదట ఎస్టీ, ఎస్సీ రిజర్వేషన్లు ఖరారు చేశామని , లాటరీ ద్వారా 50శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. రాష్ట్రంలోని పది కార్పొరేషన్ల రిజర్వేషన్లు ఖరారు ఈ విధంగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ ఒకటి చొప్పున, బీసీ మహిళలకు మూడు మేయర్ పోస్టులకు రిజర్వేషన్ కల్పించామన్నారు. మరో 5 జనరల్‌కు కేటాయించామని చెప్పారు.కొత్తగూడెం కార్పొరేషన్ ( ఎస్టీ జనరల్) రామగుండం కార్పొరేషన్ ( ఎస్సీ జనరల్ ) , మహబూబ్ నగర్ కార్పొరేషన్ (బీసీ మహిళ ), మంచిర్యాల, కరీంనగర్ కార్పొరేషన్ ( బీసీ జనరల్) వరంగల్ కార్పొరేషన్ ( జనరల్ ), ఖమ్మం, నిజామాబాద్, గ్రేటర్ హైదరాబాద్ ( మహిళా జనరల్ ) కు కేటాయించామని వివరించారు. వరంగల్ కార్పొరేషన్‌ను అన్ రిజర్వుడ్‌గా ఉంచారు. రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలల్లో చైర్మన్లుగా ఎస్టీలకు 5, ఎస్సీలకు 15, బీసీలకు 38(31.4%), బీసీ మహిళలకు 19 రిజర్వేషన్లు ఖరాయయ్యాని వివరించారు. మిగతా చోట్ల జనరల్‌కు కేటాయించామని వివరించారు.

**కార్పొరేషన్లకు రిజర్వేషన్లు....**

1. జీహెచ్‌ఎంసీ మహిళ ( జనరల్ ),2. నల్లగొండ మహిళ ( జనరల్ ),3. మహబూబ్‌నగర్ మహిళ (బీసీ),4. జీడబ్ల్యూఎంసీ అన్ రిజర్వ్‌డ్,5. కరీంనగర్ బీసీ ( జనరల్ ),6. ఖమ్మం మహిళ ( జనరల్ ),7. నిజామాబాద్ మహిళ ( జనరల్ ),8. మంచిర్యాల బీసీ ( జనరల్ ),9. కొత్తగూడెం ఎస్టీ ( జనరల్ ),10. రామగుండం ఎస్సీ ( జనరల్ )

### మహారాష్ట్ర స్థానిక సంస్థల

## ఎన్నికలలో సత్తా చాటిన ఏఐఎంఐఎం...



ముంబై/**ఆకాంక్ష జనవరి 17:** హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటింది. కీలక మున్సిపల్ కార్పొరేషన్లలో 125 స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్ర రాజకీయాలలో ఒక బలమైన శక్తిగా తన ఉనికిని చాటుకున్నది. ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఈ విజయానికి తీవ్రంగా కృషి చేశారు. సోదరుడు అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమీకరించారు.కాగా, జనవరి 3 నుంచి 13 వరకు ఇద్దరు సోదరులు కలిసి ఔరంగాబాద్, మాలేగావ్, నాందేడ్, నాగ్‌పూర్, ముంబై అంతటా 12కు పైగా బహిరంగ సభల్లో ప్రసంగించారు. వీలైనన్ని ఎక్కువ సభల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్లలో ప్రయాణించారు. ఎన్నికల ప్రచారంలో స్థానిక సమస్యలను అసదుద్దీన్ ఒవైసీ బలంగా లేవనెత్తారు. మౌలిక సదుపాయాలు, తాగు నీరు, పారిశుధ్యం, పౌర సేవా లోపాలను ఎత్తిచూపారు. ఈ సమస్యల పరిష్కారంపై ఓటర్లకు హామీ ఇచ్చారు.మరోవైపు చిన్న కమ్యూనిటీ ర్యాలీలతో పాటు పాద యాత్ర ద్వారా స్థానికులకు అసదుద్దీన్ ఒవైసీ చేరువయ్యారు. తన ప్రసంగాల్లో రాజకీయాల్లో మహిళల పాత్ర గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఇస్లాంలో మహిళల శక్తిని చాటేందుకు మతపరమైన కొటేషన్లను ప్రస్తావించారు. బీహార్‌లో మహిళా ఓటర్లు పార్టీని ఎలా గెలిపించారో అన్నది ఉదాహరించారు. కాంగ్రెస్, శివసేన, ఇతర పార్టీల దొంగ హామీలను నిలదీశారు. అలాగే మహారాష్ట్రలోని పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించి వారిని సమన్వయం చేశారు.

## దేశ విభజన హృదయవిదారకరమైంది...



జైపూర్/**ఆకాంక్ష జనవరి 17:** దేశ విభజన హృదయ విదారకరమైందని దాని గురించి పిల్లలకు చెప్పాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ రిపీట్ కావొద్దు అని సుధా మూర్తి అన్నారు. ద మ్యాజిక్ ఆఫ్ ద లాస్ట్ ఇయర్ రింగ్స్ పుస్తకాన్ని ఆమె తాజాగా రాశారు. ఆ బుక్‌లో దేశ విభజన గురించి ఆమె లోతుగా విశ్లేషించారు. జైపూర్‌లో జరుగుతున్న సాహిత్య సంబరాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ కుమార్తె, సుధా మూర్తి మనువరాలు అయిన అనౌష్కా సునాక్ ఆ బుక్‌లో ప్రధాన క్యారెక్టర్.అయితే చరిత్ర తెలియని వ్యక్తులు ఓ గీతగీసి అందరి తలరాతలను మార్చినట్లు సుధామూర్తి తన కొత్త బుక్‌లో పేర్కొన్నారు. మీకు చరిత్ర తెలియకుంటే, అప్పుడు మీకు భవిష్యత్తు అర్థం కాదు అని, దేశవిభజన గురించి ఆలోచిస్తే, పిల్లలకు దీని గురించి చెప్పాలని పించిందని, తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకోవాలని, మళ్లీ ఇలాంటివి రిపీట్ కావొద్దు అన్నారు.పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి ప్రజలు వలస వెళ్లిన తీరు పట్ల చాలా విచారం వ్యక్తం చేయాల్సి వస్తుందన్నారు. రిషి సునాక్ పేరెంట్స్ పాక్‌లో ఉండేవారని, అయితే విభజన సమయంలో నైరోబీకి వెళ్లారని, అక్కడ సమస్య రావడంతో మళ్లీ లండన్ వెళ్లినట్లు సుధామూర్తి తెలిపారు.

### డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే..

## పశ్చిమ్ బెంగాల్ అభివృద్ధి సాధ్యం....

### జూట్ రైతులకు మరింత ప్రోత్సాహం, గ్యారెంటీ :ప్రధాని నరేంద్ర మోడీ...



పశ్చిమ బెంగాల్/ **ఆకాంక్ష జనవరి 17:** డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే.. పశ్చిమ్ బెంగాల్ అభివృద్ధి సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అసోం, పశ్చిమ్ బెంగాల్ కు పూర్వ గౌరవం సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మోడీ పశ్చిమ బెంగాల్ లో ప్రసంగించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని తెలియజేశారు. జూట్ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ సారి పశ్చిమబెంగాల్ లో బిజెపి గెలుస్తుందని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తుందని అన్నారు. జూట్ రైతులకు మరింత ప్రోత్సాహం, గ్యారెంటీ ఇస్తున్నానని.. జనపనారకు ఇచ్చే మద్దతు ధరను రెండింతలు చేశామని మోడీ పేర్కొన్నారు. 11 ఏళ్లుగా జనపనార రైతులను ఆదుకుంటున్నామని, టిఎంసి పాలనలో ప్రజల ఆస్తులు, ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మమత బెనర్జీ ప్రభుత్వం అక్రమ వలసలను ప్రోత్సహిస్తోందని, అక్రమంగా వలస వచ్చిన ప్రతి ఒక్కరినీ వెనక్కి పంపాలని అధికారులకు సూచించారు. బెంగాల్ ప్రజల రక్షణ కోసం తాము నిలబడతామని, అక్రమ చొరబాటుదారుల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొరుగు దేశాల్లో హిందువులపై దాడులు జరుగుతున్నాయని, పొరుగు దేశాల్లోని హిందూ శరణార్థులకు మనం రక్షణ కల్పిస్తున్నామని అన్నారు. శరణార్థుల కోసమే పౌరసత్వ సవరణ చట్టం తెచ్చామని, మీరు వేసే ఒక్క ఓటు పశ్చిమబెంగాల్ రాతను మారుస్తుందని జోస్యం చెప్పారు. మీరు బిజెపికి ఓటు వేస్తే పశ్చిమబెంగాల్ కు పూర్వ వైభవం వస్తుందని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.

## సిటీ బస్సుల్లో మగవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అమలు...

### జనరల్ సెక్రటరీ ఇడప్పడి కే పళనిస్వామి ప్రకటించారు...



చెన్నయ్/**ఆకాంక్ష జనవరి 17:** ఎన్నికలు వస్తున్నాయంటే చాలు.. హామీలు ఇచ్చేందుకు రెడీగా ఉంటాయి రాజకీయ పార్టీలు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత సక్సెస్‌ఫుల్‌గా అమలు చేసిన సందర్భాలున్నాయి. కొన్నిసార్లు ఆ హామీలు అమలవుతున్న సమయంలో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తిన సందర్భాలు చాలా కనిపిస్తూనే ఉంటాయి. అలాంటి హామీల్లో ఒకటి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. ఈ స్కీమ్ అనగానే మొదట గుర్తొచ్చేది కర్ణాటక రాష్ట్రం. అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసింది. ఆ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు స్కీమ్‌ను అమలు చేసింది.అయితే ఈ రెండు రాష్ట్రాల్లో ఉచిత ప్రయాణాలపై హర్షాతికాల కన్నా.. విమర్శలే ఎక్కువగా వస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ స్కీమ్ అమలవుతున్న విషయం తెలిసిందే. కొన్ని ప్రాంతాల్లో ఆడవాళ్లకేనా.. మగవాళ్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలంటూ డిమాండ్లు అక్కడక్కడా కనిపిస్తూనే ఉన్నాయి. ఈ డిమాండ్‌ను ఓ రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అందరి ఫోకస్ తనవైపు తిప్పుకునే పనిలో పడింది. ఇంతకీ ఈ ఆఫర్ ఎక్కడనుకుంటున్నారా..? తమిళనాడు 2026 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏఐఏడీఎంకే పార్టీ తమ ఎన్నికల వాగ్దానాల్లో ఈ హామీని ప్రకటించింది.తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సిటీ బస్సుల్లో మగవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అమలు చేస్తామని ఏఐఏడీఎంకే జనరల్ సెక్రటరీ ఇడప్పడి కే పళనిస్వామి ప్రకటించారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి పురుషులపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ఇప్పటికే మహిళలకు సిటీ బస్సుల్లో ఉన్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అలాగే కొనసాగుతుందని వెల్లడించారు. మరి ఈ స్కీమ్ ఎంతమందిని ఆకరిస్తుంది.. ఏఐఏడీఎంకేను గెలిపించడంలో కీ రోల్ పోషిస్తుందా..? అనేది ఆసక్తి నెలకొంది. మొదటి దశ ఎన్నికల వాగ్దానాల్లో మరో నాలుగు హామీలను కూడా ప్రకటించింది ఏఐఏడీఎంకే.

## ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తన తొలి ప్రాధాన్యత : సిఎం రేవంత్ రెడ్డి



మహబూబ్ నగర్/**ఆకాంక్ష జనవరి 17:** ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తన తొలి ప్రాధాన్యత అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భాష అనేది కేవలం కమ్యూనికేషన్ సాధన మాత్రమేనని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా లో పర్యటించారు. రూ. 200 కోట్లతో చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మహబూబ్ నగర్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్చర్లలో ఆయన ప్రసంగించారు. భాషతో పాటు నాలెడ్జ్ ను కూడా పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం దగ్గర పంచడానికి భూములు లేవని, ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్య అందిస్తుందని తెలియజేశారు. విద్య వల్లే పేదల బతుకులు మారతాయని, అందుకోసమే తాము ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు చిత్తశుద్ధి, పట్టుదల ఉండాలని, విద్య ఒక్కటే జీవితాలను మారుస్తుందని, చదువుకున్న వారికి సమాజంలోగౌరవం ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, మంత్రి దామోదర రాజనరసింహ, ఎంపి డికె అరుణ ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో దారుణం.. మరో హిందువు హత్య...



న్యూఢిల్లీ/**ఆకాంక్ష జనవరి 17:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహ (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు

## మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి ఆహ్వానం...



మెదక్/**ఆకాంక్ష జనవరి 17:** రామాయంపేటలో నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ కార్యక్రమాలకు హాజరుకావాలని మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిని రామాయంపేట యాదవ సంఘం పెద్దలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుచన్‌పల్లి లోని శేరి సుభాష్ రెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో జాతర ఆహ్వాన పత్రికను మర్యాదపూర్వకంగా అందజేశారు.జనవరి 24న వీర గంధాలతో గంగ బోనం ఊరేగింపు, 25న రాత్రి మంద గంపల ఊరేగింపు, అదే రోజున శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం, అగ్నిగుండాల ప్రవేశం, 26న రేణుకా మాత కల్యాణం, బండ్ల తిరుగుట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు యాదవ సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ మామిళ్ల ఆంజనేయులు, యాదవ సంఘం నాయకులు గాయంతి మల్లయ్య, బసనపల్లి రాజు, ఎర్ర గొల్ల రమేష్, అన్నమైన పోచయ్య, ఊడెం దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### బిజినేపల్లి మండల కేంద్రంలో

## సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం...

### క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో కార్యక్రమం..



నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 17:** బిజినేపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుల్ల రాజేష్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ, ఐక్యత పెంపొందుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ వేడుకలో మండల ఎంపీడీవో కథలప్ప, మండల విద్యాశాఖ అధికారి రఘునందన శర్మ, జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, బిజినేపల్లి మండల పోలీస్ శాఖ ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే ఫిజికల్ డైరెక్టర్ నిరంజన్ యాదవ్, బిజినేపల్లి మండల కేంద్ర సర్పంచ్ మిద్దె ఇందిరా, గ్రామ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ మహేష్‌తో పాటు వివిధ గ్రామాల ఫిజికల్ డైరెక్టర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ టోర్నమెంట్‌లో పాఠశాల విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, క్రీడా మైదానం క్రీడా స్ఫూర్తితో మార్మోగింది. ఇలాంటి క్రీడా పోటీలు యువతను తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించేందుకు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

### మమ్మాయిపల్లి గ్రామంలో సంక్రాంతి

## క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగింపు...



నాగర్ కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 17:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మమ్మాయిపల్లి గ్రామంలో యూనివర్సల్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగి ఘనంగా ముగిసింది. గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రికెట్ జట్లు పోటీపడి క్రీడాభిమానులను అలరించాయి.టోర్నమెంట్‌ను యూనివర్సల్ యూత్ క్లబ్ అధ్యక్షుడు నక్క వెంకటస్వామి ప్రారంభించారు. అనంతరం జరిగిన ఫైనల్ పోటీల్లో ఏలేటి--11 జట్టు ప్రథమ బహుమతిని దక్కించుకోగా, కురమూర్తి జట్టు ద్వితీయ బహుమతిని సాధించింది. వ్యక్తిగత ప్రతిభకు గుర్తింపుగా బెస్ట్ బ్యాట్స్‌మన్, ఆల్‌రౌండర్ అవార్డులను హేమాకాంత్ సొంతం చేసుకోగా, బెస్ట్ బౌలర్‌గా ప్రణీత్ ఎంపికయ్యారు. విజేతలకు బహుమతులను గ్రామ సర్పంచ్ ఏటవాలి సరోజనమ్మ, ఉప సర్పంచ్ కదిరే రాము చేతుల మీదుగా అందజేశారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, రత్నమ్మ, జయమ్మతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు మెమొంటోలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమాన్ని యూనివర్సల్ యూత్ క్లబ్ సభ్యులు ప్రశాంత్, ఆనంద్, చిన్నమోని కుర్మయ్య, బచ్చయ్య, ప్రభు, సోట రమేష్ తదితరులు సమన్వయంతో నిర్వహించడంతో పండుగ వాతావరణంలో క్రీడోత్సవం విజయవంతంగా ముగిసింది. గ్రామంలో ఐక్యతను పెంపొందించేలా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు కొనసాగాలని గ్రామ ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## మతి స్థిమితం లేని బాలికపై అత్యాచారం....



కొత్తగూడెం/**ఆకాంక్ష జనవరి 17:** కొత్తగూడెం టూ టౌన్ పరిధిలోని నాగయ్యగడ్డ ప్రాంతంలో మతి స్థిమితం లేని బాలిక (19)పై శుక్రవారం రాత్రి జరిగిన అత్యాచార ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.కొత్తగూడెం 2 టౌన్ సీఐ ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఈ ఘటనకు సంబంధించి చింతల హరికృష్ణ ఏ హరిని నిందితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.బాధితురాలి వాంగ్మూలం, ప్రాథమిక ఆధారాల ఆధారంగా విచారణ నిర్వహించిన అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ప్రతాప్ వెల్లడించారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుండగా, బాధితురాలికి న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మహిళల భద్రతపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ సాధించే వరకు పోరాటం ఆగదు...

### లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్...



సికింద్రాబాద్/**ఆకాంక్ష జనవరి 17:** సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.గుర్రం పవన్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కార్యకర్తలు నల్ల జెండాలు చేతబూని, మెడలో నల్ల కండువాలు వేసుకొని మోండా మార్కెట్ నుంచి బాటా, జనరల్ బజార్ మీదుగా ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు బైఠాయించి ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులు ర్యాలీకి అనుమతి లేదని పేర్కొంటూ గుర్రం పవన్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురిని అదుపులోకి తీసుకొని రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ పోలీస్ స్టేషన్‌లోనే నినాదాలు చేశారు.ఈ సందర్భంగా గుర్రం పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో గత రెండు సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కటి, నాలుగు నియోజక వర్గాలతోనే జిల్లాలు ఏర్పాటు చేసిన ఉదాహరణలు ఉన్నాయని, ఈ అంశాన్ని ఇటీవల ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తు చేశారు. అలాంటప్పుడు 14 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్న హైదరాబాద్‌ను ఒక్క జిల్లాగా కొనసాగించడం అన్యాయమని విమర్శించారు.సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఈ ప్రాంతం నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, అలాగే ఈ ప్రాంతానికే చెందిన ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయలకు ఇప్పటికే విజ్ఞాపనలను అందజేశామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం గౌరవించి తక్షణమే సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com